## కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని సుప్రీంకోర్టు చెప్పింది...
# సీఎంగా కొనసాగే హక్కు లేదు

ఢిల్లీ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని, ఆయనపై అభియోగాలు చెల్లుబాటు అవుతాయని సుప్రీంకోర్టు చెప్పిందని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... షరతులతో కూడిన బెయిల్ రావడం పెద్ద విశేషం కాదన్నారు. తదుపరి విచారణ ఉంటుందని గుర్తు చేశారు. త్వరలో ఆయనకు శిక్షపడటం ఖాయమన్నారు. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, మధుకోడా వంటి ముఖ్యమంత్రుల జాబితాలో కేజ్రీవాల్ కూడా చేరారన్నారు. ఆయన బెయిల్‌పై బయటకు వచ్చినా మళ్లీ శిక్ష అనుభవించేందుకు జైలుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కేజ్రీవాల్‌కు సీఎంగా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రిగా చేయాల్సిన పని చేయలేనప్పుడు ఇక ఆ పదవి ఎందుకని ప్రశ్నించారు.

సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదు: గౌరవ్ భాటియా

ఢిల్లీ మద్యం పాలసీ అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అరవింద్ కేజ్రీవాల్ తన ముఖ్యమంత్రి పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదో చెప్పాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ప్రశ్నించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ రావడం పట్ల 'నిజాయతీ గెలిచింది' అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన ట్వీట్‌పై ఆయన మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీకి నైతికత లేదన్నారు. కేజ్రీవాల్ తన పదవిని ఎందుకు వదులుకోవడం లేదో చెప్పాలని నిలదీశారు. బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించదన్నారు. అవినీతిపరుడైన కేజ్రీవాల్ ఎప్పటికైనా తలవంచక తప్పదని హెచ్చరించారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని త్వరలో ప్రజలే డిమాండ్ చేసే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు. కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చారని గుర్తించాలన్నారు. కేజ్రీవాల్ ప్రస్తుతం నిందితుల కేటగిరీలో ఉన్నారని పేర్కొన్నారు. ఆయన పాస్‌పోర్ట్ కోర్టు వద్దనే ఉంటుందని, ఆయన విదేశాలకు వెళ్లలేరని చురక అంటించారు.

# వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీ రేట్లను తగ్గిస్తుందా? అంటే, అందుకు తొందరపడం లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండటంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కూడా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాల ఉన్నాయి. దీంతో భారత్ కూడా వడ్డీ రేట్లను తగ్గించవచ్చుననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో... సింగపూర్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరమ్ 2024'లో పాల్గొన్న శక్తికాంతదాస్ మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ వడ్డీ రేట్లను తగ్గించేందుకు తాము తొందరపడటం లేదన్నారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న తమ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అయితే తమ లక్ష్యం 4 శాతంగా ఉందన్నారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాలలోనూ దీనిపై చర్చించామన్నారు. ద్రవ్యోల్బణం అంశంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అన్నారు. కరోనా తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయటపడి వేగంగా పుంజుకుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతం జీడీపీ వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంతదాస్ ఆందోళన వ్యక్తం చేశారు.

# కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో కీలక పరిణామం

ఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్ ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో ఇవాళ (శుక్రవారం) కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌పై నార్కో అనాలిసిస్ టెస్ట్ నిర్వహించేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు నిరాకరించింది. నిందితుడు సంజయ్ రాయ్ కొన్ని వాస్తవాలను దాస్తున్నాడని, పాలిగ్రాఫ్ టెస్టులో ఈ విషయం ప్రతిబింబించిందని సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. అందుకే నార్కో అనాలిసిస్ టెస్ట్ చేయాలనుకుంటున్నామని, ఈ మేరకు అనుమతి ఇవ్వాలంటూ కోల్‌కతాలోని సీల్దా కోర్టును ఇవాళ ఉదయం సీబీఐ కోరింది. అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం నార్కో అనాలిసిస్ టెస్టుకు అభ్యంతరం వ్యక్తం చేసింది. సీల్దా కోర్టు న్యాయమూర్తి సంజయ్ రాయ్‌తో మాట్లాడిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ నిజం చెబుతున్నాడో లేదో క్రాస్-చెక్ చేయడానికి నార్కో అనాలిసిస్ టెస్ట్ చేయాలనుకున్నామని సీబీఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. అతడు చెప్పే విషయాలను ధృవీకరించడానికి నార్కో పరీక్ష తమకు సాయపడుతుందని సదరు అధికారి తెలిపారు. నార్కో అనాలిసిస్ టెస్ట్‌లో సోడియం పెంటోథాల్ అనే డ్రగ్‌ను వ్యక్తి శరీరంలోకి ఇంజెక్ట్ చేస్తారని, మైకం కలిగించే స్థితికి తీసుకెళ్లి ఆలోచనలను తటస్థీకరిస్తారని సీబీఐ అధికారి ఒకరు చెప్పారు. నార్కో అనాలిసిస్ టెస్టులు జరిపిన ఎక్కువ సందర్భాల్లో నిందితులు అసలైన సమాచారాన్ని ఇస్తారని తెలిపారు. కాగా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్ ఆగస్టు 10న అరెస్టు అయ్యాడు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ఏకైక నిందితుడిగా ఉన్న అతడు ప్రస్తుతం కోల్‌కతా ప్రెసిడెన్సీ జైలులో ఉన్నాడు. అతడి బెయిల్ పిటిషన్ గతవారమే తిరస్కరణకు గురైంది. కోర్టు అతడి కస్టడీని సెప్టెంబర్ 20 వరకు పొడిగించింది. కాగా ఈ కేసులో ఫోరెన్సిక్ ఆధారాలపై సీబీఐ దృష్టి సారించింది. బాధిత వైద్యురాలి శరీరంపై ఉన్న గాట్ల గుర్తులతో సరిపోల్చేందుకు సీబీఐ గురువారం రాయ్ నుంచి దంత ముద్రలు, లాలాజల నమూనాలను సేకరించింది.

# వారికి ప్రధాని మోదీ రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించారు: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారన్నారు. అందుకే ఈ ఆరోగ్య బీమాను తీసుకువచ్చారని తెలిపారు. దీంతో పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రానున్న రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుందన్నారు. దీంతో తెలంగాణ నుంచి మరో 10 లక్షలమంది వయోవృద్ధులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 70 ఏళ్లు దాటిన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక గుర్తింపులు కార్డులు ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5 లక్షల టాప్ అప్ కవర్ ఇవ్వనున్నట్లు చెప్పారు. వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు ప్రధాని మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 16న మరో రెండు కొత్త వందేభారత్ రైళ్లు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నాగపూర్-హైదరాబాద్, దుర్గ్-విశాఖ మధ్య రెండు వందేభారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నట్లు చెప్పారు. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచి అత్యధిక వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు చెప్పారు.

# కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులను సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్



ఢిల్లీ: కేదార్ నాథ్ లో చిక్కుకున్న దాదాపు 20 మంది ఏపీ యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా వారు అక్కడ చిక్కుకుపోయారు. తమ సమస్యను యాత్రికులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా మంత్రి లోకేశ్ కు తెలియజేశారు. భోజనం కూడా దొరక్క ఇబ్బంది పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ సురక్షితంగా తిరిగి వచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. "కేదార్ నాథ్?లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నాం. ఈ లోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరాం. కేదార్ నాథ్ లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండండి" అని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. మరోవైపు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులకు ఫోన్‌చేసి మాట్లాడారు. అక్కడి నుంచి సురక్షితంగా తరలించేందుకు అధికారులతో మాట్లాడామని, యాత్రికులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బాబు వ్యూహం మారితేనే నిధుల వరద..!

మొదటి పేజి తరువాయి



దీంతో చంద్రబాబు ఆయా ప్రాంతాల్లో ఎక్కడకు వెళ్లినా.. సాయం కోసం అర్థిస్తున్న చేతులే కనిపిస్తున్నాయి. తమను ఆదుకోవాలన్న ఆవేదనే వినిపిస్తోంది. అధికారం చేపట్టిన మూడు మాసాల్లోనే ఇంత విపత్తును ఎదుర్కొనాల్సి రావడం నిజంగానే.. ఎంత అనుభవం ఉన్న నాయకుడికైనా ఇబ్బందే. పైగా గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని.. చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా.. కష్టం లో ఉన్నవారికి ఇవన్నీ కనిపించవు. వారికి కావాల్సింది చేయాల్సిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు తన వ్యూహం మార్చుకుంటే తప్ప.. రాష్ట్రంలో నిధుల వరద పారేలా కనిపించడం లేదని అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం కేంద్రంలో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు..అ నేక సందర్భాల్లో ఢిల్లీ వెళ్లారు. పోలవరానికి నిధులు, అమరావతి నిర్మాణం వంటివాటిపై స్పందించారు. అయితే..ఇప్పుడు ఆ రెంటికీ మించిన కష్టంలో ప్రజలు వున్నారు. వీరిని ఇప్పుడు సంతృప్తి కర స్థాయిలో ఆదుకోకపోతే.. చంద్రబాబుకు డ్యామేజీ మిగిలిపోతుంది. వచ్చే నాలుగున్నరేళ్లు.. ఆయన ఏం చేశారు.. ఏం చేస్తారు? అనేది ఎలా ఉన్నా.. ఇప్పుడు ప్రజలకు వచ్చిన కష్టం తీర్చడం ముఖ్యం. ఈ నేపథ్యంలో కేవలం నివేదికలు ఇచ్చి మౌనంగా ఉంటే కుదరదని, నేరుగా ఢిల్లీకి వెళ్లి అవసరమైతే.. రెండు రోజులు తిష్టవేసి అయినా.. నిధులు సాధించాలని పరిశీలకులు చెబుతున్నారు. నిజానికి ఇప్పుడు చంద్రబాబు చేతిలో 15 మంది ఎంపీలు ఉన్నారు. మిత్రపక్షాలు జనసేనకు ఇద్దరు, బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. వీరందరినీ కలుపుకొని ఆయన ఢిల్లీకి వెళ్లి కూర్చుంటే తప్ప.. ఆయన ఆశించిన విధంగా నిధులు వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర బృందాలు వచ్చి.. అవి సిఫారసులు చేసి.. ఆ తర్వాత నిధులు తెచ్చుకుందామంటే.. పుణ్యకాలం గడిచిపోతుంది. దీంతో ప్రజల్లో అసంతృప్తి ప్రబలుతుంది. అప్పుడు ఎంత సాయం చేసినా.. పెదవి విరుపులే కనిపిస్తాయి. కాబట్టి.. చంద్రబాబు గేర్ తో పాటు వ్యూహం కూడా మార్చుకుంటే పని జరుగుతుందని అంటున్నారు పరిశీలకులు.

# ఎస్సీ వర్గీకరణ.. ఏపీలో అలా.. తెలంగాణలో ఇలా.. !

మొదటి పేజి తరువాయి



అయితే.. ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రం తేల్చి చెప్పింది. అన్ని వర్గాల ను ప్రాధాన్య అంశంగా తీసుకుని.. వర్గీకరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇదేసమయంలో రాజకీయ జోక్యానికి తావు ఉండరాదని కూడా స్పష్టం చేసింది. ఇదేసమయంలో తేడావస్తే.. తాము జోక్యం చేసుకుంటామని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం దీనిపై అధ్యయనం చేస్తోంది. ఎలా వర్గీకరించాలన్న విషయం పై ఏపీ సీఎం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. జిల్లాలను యూనిట్‌గా తీసుకుని ఏపీలో వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. దీనికి కారణం.. కొన్ని కొన్ని జిల్లాల్లో మాల సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. మరికొన్ని చోట్ల మాదిగలు ఎక్కువగా ఉన్నారు. దీంతో వారిలో ఎవరికీ ఇబ్బందులు లేకుండా.. వ్యవహరించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే.. ఇప్పుడు తెలంగాణ విషయానికి వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలో మాదిగ సమాజం ఎక్కువగా ఉన్నందున.. ఎక్కువ మందికి మేలు చేయాలన్న సంకల్పం ఉండి ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వం వహించనున్నారు. మొత్తం ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఆరుగురిలో దామోదర రాజనరసింహ(ఎస్సీ), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(ఓసీ), పొన్నం ప్రభాకర్(బీసీ), సీతక్క(ఎస్టీ), మల్లు రవి(ఎంపీ-ఎస్సీ)లు ఉన్నారు. వీరు అధ్యయనం చేసి.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన నివేదికను రూపొందిస్తారు. దీనిని అసెంబ్లీలో పెట్టి ఆమోదించిన తర్వాత.. వర్గీకరణకు శ్రీకారం చుడతారు. అయితే.. అభ్యంతరాలు.. సూచనలు అనేవి ఈ కమిటీకే చెప్పాల్సి ఉంటుంది. అదేసమయంలో ఈ కమిటీ ఎస్సీ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటుంది.

# తేనె తుట్టె కదిపిన కాంగ్రెస్..!!

మొదటి పేజి తరువాయి

వారిని ఉద్దేశించి ప్రసం గించారు. ఆ సమయంలో రిజర్వేషన్ల అంశం ప్రస్తావనకు వచ్చింది. భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడు రిజర్వేషన్లను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ తేల్చి చెప్పారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవనీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడిగా, ఆ పార్టీ ప్రతిపక్ష నేతగా ఆయన ఈ వ్యాఖ్యలు కలకలం రేపాయి. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గ్లాంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూరు?లుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ చేసిన తాజా వ్యాఖ్యలపై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి అట్టడుగు వర్గాలకు నిజమైన సాధికారత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతపై ప్రశ్నలను లేవనెత్తారు. రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి అంటూ ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పట్టినట్టయింది. అవకాశం ఇస్తే రిజర్వేషన్ విధానాలను రద్దు చేయడానికి లేదా వాటి ప్రయోజనాల్లో కోత పెట్టడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంటుందనే భయాలను రేకెత్తించింది. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం సామాజిక సమతౌల్యాన్ని దెబ్బతిస్తుందనే ఆందోళనలకు ఆజ్యం పోసినట్టయింది. దశాబ్దాలుగా ఆర్థిక, సామాజిక సంస్కరణలు ఉన్నప్పటికీ, కుల ఆధారిత అసమానత అనేది ఇంకా కొనసాగుతోందనేది కఠోర సత్యం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల.. వారికి ఎంతో ప్రయోజనకారిగా, ఆ అసమానతలను తొలగించేదిగా ఉంటూ వస్తోంది. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యాలలో అవకాశాలను కల్పిస్తోంది. కులం, సామాజిక, ఆర్థిక స్థితి అనేది- కోట్లాది మందికి విద్య, ఉపాధి, ప్రాథమిక హక్కుల రంగాల్లో సమాన అవకాశాలను కల్పించలేకపోతోంది. అలాంటి సందర్భంలో ఆ సామాజిక వర్గాల వారికి సాధికారత కోసం చారిత్రక తప్పులను సరిదిద్దడం అవసరం. ఈ సమానత్వం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక విధానపరమైన నిర్ణయాలను తీసుకుంటోంది. దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశపెడుతోంది. ఆ అసమానతలను తొలగించడానికి కృషి చేస్తోంది. 2005 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 93వ సవరణ.. రాజ్యాంగబద్ధంగా మైనారిటీ సంస్థలకు లభించాల్సిన రిజర్వేషన్ల నుంచి మినహాయించింది. ఈ చర్య చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సామాజిక వర్గాల కంటే మైనారిటీలకు అనుకూలంగా ఉండటం ద్వారా రాజకీయ లబ్దిని పొందే ప్రయత్నంగా భావించారు. దీనికితోడు- అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ, జామియా మిలియా ఇస్లామియా వంటి ప్రభుత్వ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేయడం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉన్నత విద్యను మరింత దూరం చేసింది.

అన్ని సామాజిక వర్గాల వారి విస్తృత ప్రయోజనాల కంటే కూడా మైనారిటీల బుజ్జగింపునకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్టయింది. రాహుల్ గాంధీతో సహ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఓట్లను, ముఖ్యంగా ముస్లింలను ఏకం చేస్తూ హిందూ సామాజిక వర్గాల వారిని విభజించడానికి రిజర్వేషన్లను ఒక సాధనంగా చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఉద్దేశపూరకమా? కాదా? అనేది పక్కనపెడితే దేశంలో అన్ని సామాజిక వర్గాల విస్తృత ప్రయోజనాల భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే చర్చల తెర తీసింది. భవిష్యత్తులో రిజర్వేషన్లను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిజంగా భావిస్తోన్నట్టయితే- అది దేశ సామాజిక నిర్మాణాన్ని పతనం చేస్తుందనే ఆందోళనలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ- న్యాయబద్ధత సాధించిన అనంతరం రిజర్వేషన్లను రద్దు చేయడం అనే భావన ఓ సమస్యాత్మకమైనదే. అతి పెద్ద ప్రజాస్వామ్య, వైవిధ్య భరిత సమాజంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనే ఆలోచన రావడం.. దశాబ్దాల పురోగతికి విఘాతంలా మారే ప్రమాదం లేకపోలేదు. దీనివల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన వాళ్లు.. మరింత అణచివేతకు గురి అవుతారు.

## చిన్న పరిశ్రమల నిర్వాహకులకు చంద్రబాబు గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

రూపాయలను చిన్న పరిశ్రమలకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ నిధికి రూ.900 కోట్లు అందుతాయని చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్‌ఎంఈ) లకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇవ్వడానికి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిశ్రమలకు చేయూత అందించడానికి ఈ నిధి ఉపకరిస్తుందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఎంఎస్‌ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఎంఎస్‌ఎంఈల ప్రోత్సాహకానికి త్వరలో కొత్త విధానాన్ని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉండేలా టీసీఎస్ రూపొందిస్తున్న ఎంఎస్‌ఎంఈ వన్ యాప్ ను రెండు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. చిన్న పరిశ్రమల కోసం ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎంఎస్‌ఎంఈ పార్కుల చొప్పున 50 పార్కులను రంగాల వారీగా అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల డేటా బ్యాంక్ కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రైజింగ్ అండ్ యాక్సెలరేటింగ్ ఎంఎస్‌ఎంఈ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమాన్ని అక్టోబర్ 2న ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టెక్నాలజీ సెంటర్ ను కొప్పర్తికి మార్చారని, దాన్ని తిరిగి అమరావతికి తీసుకువస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ప్రాతిపదికన డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీసర్ (డీఎఫ్‌వో) కార్యాలయం హైదరాబాద్ లో ఉండటంతో ఎంఎస్‌ఎంఈలకు అనుమతుల కోసం అక్కడికి వెళ్లాల్సి వస్తోందని, అందుకే విజయవాడలో డీఎఫ్‌ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ఆంధ్ర ఓటర్లను బీఆర్‌ఎస్ కు దూరం చేసే కుట్ర జరుగుతోంది: కౌశిక్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



కలగలేదని చెప్పారు. సెటిలర్ల కాలిలో ముల్లు గుచ్చుకుంటే తన పంటితో తీస్తానని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలంటే కేసీఆర్ కు, బీఆర్‌ఎస్ నేతలకు గౌరవమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీచమైన రాజకీయాల వల్ల సెటిలర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సెటిలర్స్ అనే పదాన్ని తాను వాడలేదని... తాను ఆంధ్రా అనే పదాన్ని వాడి ఉంటే... అది తనకు, అరికెపూడి గాంధీకి వ్యక్తిగతమని కౌశిక్ రెడ్డి చెప్పారు. సెటిలర్లను కేసీఆర్ కంటికి రెప్పలా చూసుకున్నారని... అందుకే హైదరాబాద్ లో సెటిలర్స్ అంతా బీఆర్‌ఎస్ కు మద్దతుగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు కూడా తన స్థాయికి దిగజారిపోయారని కౌశిక్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ రౌడీయిజాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలపై ప్రభుత్వం దౌర్జన్యం చేస్తోందని విమర్శించారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేంత వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. పోలీసుల అండతో ప్రభుత్వాన్ని నడపలేరని చెప్పారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు. తనకు అండగా నిలిచిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.

## డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులకు హరీశ్ రావు సూచన

మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులకు బీఆర్‌ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. కోకాపేటలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... డీజీపీ అనేది అత్యున్నత స్థాయి, గౌరవప్రదమైన పోస్టు అని, ఈ పదవిలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రేవంత్ రెడ్డి గురించి తెలిసిందేనని... గతంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేయడానికి వెళితే పోలీసులను తిట్టారని ఆరోపించారు. ఆ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారాయని పేర్కొన్నారు. కానీ బీఆర్‌ఎస్ నేతలు మాత్రం పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. కాబట్టి రేవంత్ రెడ్డి మాటలను అనుసరించవద్దని కోరారు. తప్పు చేయాలని రేవంత్ చెప్పినా చట్టబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. నిన్న అరికెపూడి గాంధీని ఆపకుండా... ఈ రోజు తమను ఆపడం ఏమిటని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి ఇంటికి పంపించి దాడి చేయించినప్పుడు లా అండ్ ఆర్డర్ ఏమైందో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి విసిరే ప్రతి రాయి తమకు పునాదిరాయిగా మారుతుందన్నారు. రాళ్ల దాడులకు భయపడతామని అనుకుంటే పొరపాటు అన్నారు. పోరాటాలు తమకు కొత్తేమీ కాదన్నారు. తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తామన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అన్నీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఒక సమస్య నుంచి తప్పించుకోవడానికి మరో సమస్యను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ పార్టీకి రాజకీయం కంటే రాష్ట్రం ముఖ్యమన్నారు.

## రేవంత్ చూపు 'అధినేత' వైపే.. 'కుట్ర' నిజమైతే కష్టమే !

మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు.. క్షేత్రస్థాయిలో ప్రభావం చూపి తే.. అవి మరో ఉద్యమానికి దారి తీసే అవకాశం లేకపోలేదని.. ప్రభుత్వం భావిస్తోంది. అందుకే.. ముందుగానే అలెర్ట్ అయింది. ఒకవైపు ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయ పోరాటం చేస్తున్న బీఆర్ ఎస్.. ఇలాంటి సమయంలో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా మారింది. దీని వెనుక ఏదో దురుద్దేశం ఉందని కూడా చర్చ సాగుతోంది. రేవంత్‌రెడ్డి సర్కారు కూలిపోతుందని.. మూణ్ణాళ్ల ముచ్చటేనని బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గతంలోనే కాదు.. ఆయన మీడియా ముందుకు ఎప్పుడు వచ్చినా వినిపిస్తున్న మాట.

అయితే.. ఈ వ్యాఖ్యలను అందరూ లైట్ తీసుకున్నారు. మరోవైపు.. కేసీఆర్ ఏమైనా చేయొచ్చన్న భావన ఉందేమో.. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించారన్నవాదన వినిపించింది.

ఈ ఫిరాయింపులపైనే బీఆర్ ఎస్ న్యాయ పోరాటం చేస్తోంది. అయితే.. ఈ విషయం ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో పాడి కౌశిక్‌రెడ్డి %--%స్థానికేతరులకు అసెంబ్లీలో చోటు లేదు%--% అని వ్యాఖ్యానించడం.. కలకలం రేపింది. ఆ వెంటనే సీఎం రేవంత్ కూడా రియాక్ట్ అయ్యారు. స్థానికేతరుల ఓట్లు కావాలికానీ.. సీట్లు ఇవ్వకూడదా? అని ఆయన నిలదీశారు. ఇంతలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి బీఆర్ ఎస్ నేతలు పిలుపునిచ్చారు. దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు అడుగులు వేసింది. అయితే.. ఇప్పుడు అసలు స్టోరీపై సీఎం దృష్టి పెస్తోంది.ట్టినట్టు తెలు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని వ్యూహాత్మకంగా మాజీ సీఎం రంగంలోకిదింపారని ఆయన భావిస్తున్నారు. కేసీఆర్ చెప్పకుండా.. ఇలాంటి వ్యాఖ్యలు చేసే ధైర్యం.. సాహసం పాడికి లేవని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక.. అధినేతే ఉన్నారని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు.. రాష్ట్రంలో మరోసారి నాన్ లోకల్-లోకల్ ఉద్యమం తీసుకు వస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుట్ర నిజమైతే.. కేసీఆర్‌ను సైతం అరెస్టు చేసేఅవకాశం ఉందని పార్టీ వర్గాల మధ్య చర్చగా మారింది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## న్యూ గంజ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా పరిధిలోని 17వ తారీకు న వినాయక నిమజ్జనం సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వినాయక మండపాల దగ్గర శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులు చేపట్టడం జరుగుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్అన్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని న్యూ గంజ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను చైర్ పర్సన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, శానిటేషన్ ఇంచార్జ్ ఎస్సై యేసు, జవాన్లు వినోద్, చిన్నయ్య, రాజు, ఆశయ్య, శంకర్ మరియు పారిశుద్ధ్య సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ అన్నదాన కార్యక్రమం



..... రమేష్. సాజిత్ సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వినాయకచవితి పండుగ దేశభక్తికి, ఐక్యతకు ప్రతీకగా . ప్రజలను ఏకం చేయడానికి వారి మధ్య ఉన్న కులతత్వ అంతరాలను తగ్గించడానికి ఈ వినాయక నవరాత్రి పండుగను జరుపుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్. న్యూ అంబేద్కర్ నగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక. యూత్ అసోసియేషన్. కమిటీ సభ్యులు అన్నారు. వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం. రమేష్. సాజిత్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు అన్నదాన కార్యక్రమానికి. స్థానిక కార్పొరేటర్లు. కుతాడి సాయికుమార్. నాయకులు. బల్లి శ్రీనివాస్ గుప్తా. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. శ్రవణ్ కుమార్. భవాని శంకర్. కొమ్మురాజుల వెంకటేష్. ఆసిఫ్. కమిటీ సభ్యులు. నరేష్ .నాగేందర్ రాజు మహేష్. మనోహర్ రాహుల్. మైపాల్. చరణ్ శివ. చోటు. సాయి. బాబు శ్రీధర్. కాలనీవాసులు. కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు

## నర్వ మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకాన్ని(మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్) ప్రారంభించిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : ఎన్ని కష్టాలు వచ్చినా మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఆయన మక్తల్ నియోజకవర్గం లోని నర్వ మండల కేంద్రంలో మహాలక్ష్మి మహిళలకు 500 కి గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో మీకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటిలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తుంది. గడచిన ఈ కొద్ది కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్స్ వరకు కరెంట్, అర్హులకు 2 లక్షల రుణమాఫీ మొదలగు వంటివి ప్రారంభించింది. అందులో భాగంగానే నేడు అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్.పి.జి సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం యొక్క లక్ష్యం మహిళా సాధికారత, ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం మరియు వారికి కాలుష్యరహిత వంట మాధ్యమాన్ని అందించడం ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు. ఈ పథకంలో అందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందనీ తెలిపారు. "గత 3 సంవత్సరాలుగా ఒక్కో కుటుంబానికి సగటుగా ఎన్ని సిలిండర్లు వినియోగం అవుతున్నాయన్నదాన్ని ఆధారంగా తీసుకుని సంవత్సరానికి సరిపడ సిలిండర్ లను ప్రభుత్వం కేవలం 500/- రూపాయలకే అందించనుందని తెలియజేశారు. మీకు రావాల్సిన గ్యాస్ సబ్సిడీ డబ్బులు ప్రభుత్వమే నేరుగా మీ గ్యాస్ సిలిండర్ అకౌంట్ కు జతచేయబడిన బ్యాంక్ అకౌంట్ లో కేవలం 4 రోజులలో జమ చేస్తుందని తెలియజేశారు. ఈ విషయాల్లో ఏమైనా అవకతవకలు జరుగుతున్నట్లయితే 1967 లేదా 180042500333 పోన్ నంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ప్రభుత్వ భూములు రక్షించడానికి హైడ్రా ను స్వాగతిస్తున్న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం



హసన్ పర్తి సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వరంగల్ నగర పరిధిలోని 65 డివిజన్ ఎల్లాపూర్ అంబేద్కర్ సెంటర్ నుండి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రేనుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ మాట్లాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు ధరణి పేరుతో కోట్ల రూపాయల విలువగల భూములను స్వాధీనపరుచుకున్నారు అదే సమయంలో కబ్జాల పేరుతో పేదవాడు పేదవాడి గానే ఉన్నాడు కానీ గత ప్రభుత్వాధికారుల నిర్లక్ష్య కారణంగా విలువైన భూములు అన్య ప్రాంతానికి గురై అదే సమయంలో ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో ఒక మంచి కార్యక్రమాన్ని రాష్ట్రానికి అందిస్తున్నారు దాన్ని మా సంఘం తరఫున స్వాగతిస్తున్నాం ఎందుకంటే పేదవాడికి గత ప్రభుత్వంలో మూడెకరాల భూమి ఇస్తా అన్నారు కానీ ఇవ్వలేదు అదే సమయంలో పేదవాడికి డబల్ బెడ్ రూమ్ అన్నారు అది కూడా ఇవ్వలేదు ముఖ్యంగా మా డిమాండ్ హనుమకొండజిల్లా తో పాటు ప్రతి మండలానికి ప్రతి గ్రామానికి విస్తరించాలి అదే విధంగా హైడ్రాతో వచ్చే అధికారులు 1954 నుండి కబ్జా వివరాలకు సంబంధించిన మ్యాప్లతో రావాలి భూకబ్జా జరిగిన ఏ ప్రాంతంలో నైతే విషయాన్ని క్షుణ్ణంగా చెప్పే నాయకులను ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకొనే కొరకు కచ్చితంగా ఆ ప్రాంతం వ్యక్తులు మాట్లాడవలసి ఉంటుంది కనుక మన గ్రామాలకు ఈ భూములను కాపాడుకోగలిగివాటికి హద్దురాళ్ళు పెట్టి ప్రభుత్వ భూమిగా ఒక బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ కబ్జాలకు పాల్పడినటువంటి వ్యక్తులపై కేసు నమోదు చేయాలి అదే విధంగా ఇందుకు సంబంధించిన రెవెన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకొని అవసరమైతే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెలిశోజు రమణాచారి,సహాకార్యదర్శి వెలి సోజు బుచ్చి రాములు, కోశాధికారి ఎర్ర నాగరాజు. నాయకులు నేదునూరి సునీల్, నేదునూరిశ్రీనివాస్, సభ్యులు కొత్త గట్టు శ్యాంసుందర్,గోపరాజు కుమారస్వామి, రేనుకుంట్ల చిరంజీవి, మహ్మద్ పాషా, బుజ్జిగా అజయ్ కుమార్, గాజుల రాజు,వేములపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




ఆమదాలవలస సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : రాష్ట్రంలో సెబ్ నుండి ఎక్సైజ్ శాఖకు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఎక్సైజ్ సీఐ కె. రాజారావు మరియు సిబ్బంది ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రాజారావు మాట్లాడుతూ గతమెంతో ఘన చరిత్ర గల మన ఎక్సైజ్ శాఖను గత ప్రభుత్వం సెబ్ గా ఏర్పాటు చేయడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని అన్నారు. అసాధ్యం అనుకోని ఆశలు వదిలేసుకున్న తరుణంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తమ సమస్యను పరిష్కరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్రఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మీనా ఎక్సైజ్ కమిషనర్ జేఏసీలోని సంఘాలు ఉద్యోగులందరి సమిష్టి కృషి ఫలించి ఎక్సైజ్ శాఖ పునరేకీకరణ జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ ఉద్యోగుల కలల సాకారానికి కృషిచేసిన ముఖ్యమంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి ఉన్నతాధికారులు శాసనసభ్యులు పార్లమెంటు సభ్యుల సహకారాన్ని మరువలేమని వారందరికీ ఎక్సైజ్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్ ఈ బి స్టేషన్ బోర్డును ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ బోర్డుగా మార్పు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్రం ప్రభుత్వం ఆదుకోవాలి..!"

### తెలంగాణ ఉద్యమకారుడు కావలి శేఖర్ ప్రభుత్వాన్ని కోరడమైనది!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు పడి రైతులు ఆందోళన చెందుతున్న శుభ సందర్భంగా కుళ్లిపోయి పంటలు నేలకొరిగిన కూరగాయలు సంఘటన తిందామంటే తిండి లేక రైతులు ఏమి చేయాలో అర్థం కాక ఆలోచనలు రైతులు అంటూ ప్రభుత్వానికి పదేపడుతున్న రాష్ట్ర ప్రజలు రైతులు ఇంటిలో ఉండే కుటుంబ సభ్యులు పంట పొలాలు కొరకు డబ్బులు లేక అయోమయంలో అల తీరుతున్న ఆదర్శ రైతులు ఉన్న డబ్బులతో పంట పొలాల్లో విత్తనాలకు, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు టమాటా, వంకాయ,క్యాబేజీ,క్యాలీఫ్లవర్, కుమిలిపోయి నీళ్లలో వరదల్లో కొట్టుకుపోయిన కనికరించని ప్రభుత్వ అధికారుల పనితీరు దీనిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరిని ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమయువ నాయకుడు కావలి శేఖర్ ప్రభుత్వాన్ని ఆయన కోరినారు , ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నిటికంటే రైతులే రాజ్యం దేశానికి ఆదర్శంగా ఉండేది రైతు రాజ్యం అంటున్న కావలి శేఖర్, గతంలో రుణమాఫీ కావడంతో రైతులు కొంతవరకు ఆనందోత్సవాలు మునిగిపోయారు రుణమాఫీ కావడం వెంటనే నెల రోజుల నుండి భారీ వర్షాలు కురవడంతో రైతులు పెట్టిన పంటలన్నీ నీళ్ల పాలు అయినవి రైతులు ఏమి చేయాలో అర్థం కాక ఆలోచనలు పడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన బ్యాంకు ఖాతాల్లో అప్పులు తీసుకొని విత్తనాలు తీసుకోవడమైనది డబ్బులతో రైతులు పంటలు పండించే విధంగా పంట నష్టానికి డబ్బులు ఖర్చు చేసిన సంఘటన ఆయన అన్నారు. అందుకు దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రం ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమస్యలతో బాధపడుతున్న రైతులే వారిని ఆదుకునే ఆశయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉండాలని ఆయన అన్నారు. రైతులు ఒక్క ఎకరం పొలానికి 10 నుండి 15000 ఖర్చు చేశారని ఆయన అన్నారు. బ్యాంకుల్లో అప్పులు తెచ్చుకొని పంట పొలాలకు ఖర్చు చేసి తిని తిప్ప లేక కష్టాలతో బాధపడుతున్న తెలంగాణ రాష్ట్ర రైతులు మిగిలిపోయామని రైతులు ఆవేదన చెందుతున్న దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకుని వారికి తగిన పంట నష్టపరిహారిని అందించాలని ఆయన కోరినారు.

## వీవోఏ ల వేతనాలు పెంచాలి

### హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వీవోఏ ల హనుమకొండ, వరంగల్ జిల్లాల ముఖ్యుల సమావేశం శనివారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాయలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాలకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు అనుసంధానంగా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ వీవోఏ లు గా పని చేస్తున్నారని అన్నారు.వీవోఏ, ఆర్పీల వేతనాన్ని రూ.25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీవోఏ లపై అధిక పని భారం మోపుతున్నారని, కానీ వారి శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదని అన్నారు. గతంలో ప్రస్తుత మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, వీవోఏ లకు రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని నాడు అన్నారు అని గుర్తు చేశారు ఇప్పుడు వీవో ఏ లకు అధిక వేతనాన్ని అందించేందుకు కృషి చేయాలి వేతనాలు పెంచి, పని భారం తగ్గించాలని తెలియజేశారు ఈ ప్రభుత్వానికి వీవోఏలపై ఒక స్పష్టమైన వైఖరి లేదని విమర్శించారు. వీవోఏ లు వారి న్యామమైన హక్కుల సాధనకు ఉద్యమించాలని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు రూప్సింగ్, రాష్ట్ర అధ్యక్షులు మారిపల్లి మాధవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చందర్, రాష్ట్ర కోశాధికారి తిరుపతి, హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు భిక్షపతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్,పుల్లా అశోక్, వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం

### ఐదుగురు పై కేసు నమోదు డి.ఎస్.పి వివేకానంద



ఆమదాలవలస సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : పట్టణంలోని బి ఆర్ నగర్ సమీపంలో ఐదుగురు వ్యక్తుల నుండి రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు శ్రీకాకుళం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వివేకానంద తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది యువకులు గంజాయి మత్తు బారినపడి సేవించడమే కాకుండా ఇతరులకు విక్రయాలు కూడా జరుపుతున్నట్లు పోలీసులకు సమాచారం అందిందని తెలిపారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ ఎస్ఐ కె. వెంకటేష్ కలసి శుక్రవారం సాయంత్రం బి ఆర్ నగర్ సమీపంలో దాడులు నిర్వహించగా ఐదుగురు వ్యక్తులు పట్టుపడ్డారని వారి వద్ద నుండి రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పోలీస్ విచారణలో ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని దిగుమతి చేసి పట్టణంలో కొంతమందికి విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించామని ఒరిస్సా రాష్ట్రంలో వీరికి అమ్ముతున్న వ్యక్తితో పాటు స్థానికంగా కొనుగోలు చేస్తున్న వ్యక్తులను కూడా గుర్తించామని త్వరలో వారిని విచారించనున్నట్లు తెలిపారు. గంజాయి పై ఉక్కు పాదం మోపే చర్యలలో భాగంగా సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ తనిఖీలు ముమ్మరం చేసి యువత పెడదారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లల దినచర్యను పసిగడుతూ మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అప్పటికి వినకపోతే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో గంజాయితో పట్టుబడ్డ ఐదుగురు నిందితులను ముసుగులు తొడిగి ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐ పి. సత్యనారాయణ ఎస్ఐ కె. వెంకటేష్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ చేర్మెన్ కన్నుమూత

### గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి మృతి.

హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి రెడ్డి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ప్రభుత్వ హాస్పటల్





సూపర్డెంట్ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి ఆహారం తీసుకుని పడుకున్న తర్వాత నిద్రలోనే గుండెపోటు రావడంతో మృతి చెందాడని ఆయన తెలిపారు. కుటుంబ సభ్యు లు హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని రాగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ తెలిపారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...అడిషనల్ సి.ఎం.ఓ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ కి ఘన సన్మానం....



రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :సింగరేణి ముద్దుబిడ్డ, సకలజనుల ఆత్మీయులు సింగరేణి కార్మికుల కార్మిక కుటుంబాలకు ఆత్మీయ బంధువు, గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్, కిరణ్ రాజ్ కుమార్ సింగరేణి అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. పూల బొకే అందించి శాలువా కప్పి ,ఘన సన్మానం చేసి స్వీట్స్ తినిపించడం జరిగింది. డాక్టర్ ఆర్. కిరణ్ కుమార్ రాజ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ,జాతీయ కార్యదర్శి. కొంకటి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ , కాంపల్లి సతీష్ , సీనియర్ నాయకులు కలువల.రాజేశం, కొంకటి సిద్ధార్థ సన్మానం చేసిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఒలంపిక్ క్రీడలకు బుద్ధిమాంద్యత చిన్నారుల ఎంపిక



నార్నల సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని ఆర్డిటి కార్యాలయంలో ప్రత్యేక ఒలంపిక్ క్రీడల కోసం బుద్ధిమాంద్యత చిన్నారుల ఎంపికను శనివారం నిర్వహించారు. 8 మంది చిన్నారులు ఎంపిక అయ్యారు. వీరికి బత్తలపల్లి లోని ఆర్డిటి స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ ఇచ్చి, భారత్ తరపున ప్రత్యేక బుద్ధిమాంద్యత చిన్నారుల క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. కార్యక్రమంలో ఎస్టిఎల్ కిష్టయ్య, క్రీడా కోచ్ కవిత, నరసింహులు, జీవో బాల నారాయణ, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ అసోసియేషన్ పూజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న

### 15వ వార్డ్ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :దుండిగల్ మున్సిపల్ వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శ్రీరామ్ నగర్ కాలనీ బహదూర్ పల్లి విలేజ్ వీర హనుమాన్ యూత్ అసోసియేషన్ వారి పిలుపు మేరకు ముఖ్య అతిథిగా 15వ వార్డ్ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర హనుమాన్ యూత్ వారు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరం అని అన్నారు ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని అన్నారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా పండగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ అసోసియేషన్సభ్యులు డి.కిరణ్ ముదిరాజ్,బి.కృష్ణ ,ఎన్.రాకేష్ నాయక్, బి.జాన్సన్. సంతోష్, ఏ.నవీన్, ఎస్.కె.సజీత్, ఎం.చరణ్, ఎం.శ్రీధర్, కిషోర్,డి. నరేందర్, నితిన్ రెడ్డి,ప్రవీణ్, ఎం.నవీన్, టి.నితీష్, కె.సతీష్, సచిన్, మహేష్, ఎ.వంశి,అఖిల్ నాయక్, కె.బలు,అభి,వికాస్,విజయ్, గౌతమ్ ,తదితరులు పాల్గొన్నారు.......



## వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలి

### అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలన్న



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల్ అన్న ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని నందిమల్ల గ్రామంలో వ్యవసాయ కూలీల సమావేశాన్ని నిర్వహించి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టాన్ని తెచ్చి అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు పని భద్రత లేక పని దొరకక బస్సులు ఉండే పరిస్థితి ఉన్నది కూలి సంఘాల పోరాటల ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చినప్పటికీ దానిని అమలు చేయడంలో అనేక లోపాలు ఉన్నాయి మనిషి పని చూయించడం లోపం ఉన్నది డబ్బులు చెల్లించడం ఉన్నది పనిముట్లు చెల్లించడం ఉన్నది ఈ లోపాలను అధిగమించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ కూలీల చట్టాన్ని తీసుకు రావాల్సిందే ప్రస్తుతం నడుస్తున్న ఉపాధ్యాయుని 200 రోజులు కొనసాగించాలి వారం వారం బిల్లులు ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామన్న ఆమెని తక్షణమే అమలు చేయాలి 55 సంవత్సరంలో దాటిన కూలీలందరికీ పింఛన్ అవకాశం కల్పించాలి 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలి. డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మురళి వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

జనం

ఆదివారం - 15 - సెప్టెంబర్- 2024

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



రేపల్లె సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన సంఘటన నియోజకవర్గంలోని చెరుకు పల్లి లో చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళితేచెరుకుపల్లి స్మశాన వాటిక దగ్గర కరెంటు వైర్లు తక్కువ ఎత్తులో ఉండటంతో చూడకుండా వెళ్లిన కస్తూరి పేటకు చెందిన ఎన్నూరు సాయి మణికంఠ (22) కరెంటు షాక్ తో మృతి చెందాడు మృత దేహానికి పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు

# వరద బాధితులకు రెడ్ క్రాస్ సహాయ కార్యక్రమం

సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : ఇటీవల జరిగిన కృష్ణ వరదల కారణంగా నష్టపోయిన గ్రామాల్లో ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ,బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో మరియు భట్టిప్రోలు మండలం , చింతమోటు గ్రామంలో నీటిలో మునిగిపోయిన కుటుంబాలకి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రేపల్లె రెడ్ క్రాస్ నిర్వహణలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి గారి పంపించిన పంటపాత్ర సెట్లు మరియు టార్పాలిన్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది .ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు డి వంశి, కార్తీక్, జై చంద్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవటానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని రాబోయే కాలంలో ప్రజలకి డిజాస్టర్ మేనేజ్మెంట్, ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ మీద ప్రజలకు అవగాహన కార్యక్రమాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని డాక్టర్ వసంతం తెలియజేశారు.

# తెలంగాణ లో రక్తపాతం సృటించడం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ చేస్తుంటే ప్రజలను రెచ్చగొట్టి లబ్ది పొందాలని బి ఆర్ ఎస్ చూస్తున్నది

## డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 14 శనివారం రోజున బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మరియు దళిత మోర్చా హన్మకొండ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను యువకులను ఉద్యోగా నిరుద్యోగులను నమ్మించడానికి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివ్వు కొట్టినట్టు చేస్తే నేను ఏడ్చినట్టు చేస్తాను అన్నట్టు తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడం కోసమే గొడవలు సృటించు కోవడం జరుగుతుంది అని అన్నారు అదే విదంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ లో అల్లర్లు సృటించి లబ్ది పొందాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తున్నాదాని అన్నారు తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచిండి తెలంగాణ రావడం మొదటి నుండి రేవంత్ రెడ్డి కి ఇష్టం లేకనే నాడు ఎమ్మెల్యే లను కొనుగోలు చేయబోయి 50 లక్షల పట్టుకొనిదొరికింది తెలంగాణ మేధావులు అందరికి తెలుసాని అన్నారు అదేవిదంగా నాటి కోరిక నేడు తీర్చుకోవడం కోసం ప్రయత్నం చేస్తూ ప్రశాంతంగా ఉన్నా తెలంగాణ లో రక్తప్రాతం సృటించడం ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలు బుద్ది చెప్పుతూనే తెలంగాణ సేంట్ మెంట్ అడ్డుపెట్టుకొని లబ్ది పొందాలని చూస్తున్న తెరాస పార్టీ ని బొందపెట్టాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మరియు దళిత మోర్చా హన్మకొండ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు

# నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్నదద్దాల నారాయణయాదవ్



కనిగిరి సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : హైదరాబాద్ బాచుపల్లి కెజిఆర్ కన్వెన్షన్ లో రక్షంత, నవీన్ రెడ్డి ల నిశ్చితార్ధ వేడుకలు శనివారం జరిగాయి. ఈవేడుకల్లో కనిగిరి నియోజకవర్గం వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గోని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమలో మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే లు శిల్పా చక్రపాణి రెడ్డి,వై సాయి ప్రసాద్ రెడ్డి, ఏపీ మాజీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మరియు డిసిసిబి మాజీ చైర్మన్ వై. ఎం.ప్రసాద్ రెడ్డి, పి.మల్లికార్జున రెడ్డి, శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు రెడ్ క్రాస్ సహాయ కార్యక్రమం



రేపల్లెసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు రెడ్ క్రాస్ సొసైటీసిద్ధంగా ఉంటుందని అన్నారు .బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఇటీవల జరిగిన కృష్ణ వరదల కారణంగా నష్టపోయిన గ్రామాల్లో ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ,బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో కొల్లూరు మండలం జువ్వలపాలెం గ్రామంలో మరియు భట్టిప్రోలు మండలం , చింతమోటు గ్రామంలో నీటిలో మునిగిపోయిన కుటుంబాలకి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రేపల్లె రెడ్ క్రాస్ నిర్వహణలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి గారి పంపించిన పంటపాత్ర సెట్లు మరియు టార్పాలిన్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడినది .ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు డి వంశి, కార్తీక్, జై చంద్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవటానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని రాబోయే కాలంలో ప్రజలకి డిజాస్టర్ మేనేజ్మెంట్, ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ మీద ప్రజలకు అవగాహన కార్యక్రమాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని డాక్టర్ వసంతం తెలియజేశారు.

# ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ ను ఘనంగా సన్మానం చేసిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు....




రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ కు ఏసిఎంఓ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు కిరణ్ రాజ్ కుమార్ కు శాలువా కప్పి, పూల బోకె అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య, నాయకులు ఎల్ ప్రకాశ్, వై.వి.రావు, కె.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి రెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, దొంత సాయన్న, శ్యాంసన్, దాసరి అనిల్, వేముల అశోక్, భాస్కర్ , ఎ.వి.ఎస్. ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

# ప్రతి బాధితుని కష్టాన్ని గట్టెక్కించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

## -పారదర్శకమైన నష్ట వివరాల నమోదుకు రీవెరిఫికేషన్

## -ఈ నెల 15వ తేదీన ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం

## -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ముంపునకు గురై నష్టపోయిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి.. వారిని కష్టాల నుంచి గట్టెక్కించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నష్టాల వివరాలను నమోదు చేయడం జరిగిందని.. అత్యంత పారదర్శకంగా నివేదికలను రూపొందించి ఈ నెల 15న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు ప్రత్యేక బృందాలతో రీవెరిఫికేషన్ (క్రాస్ చెక్) నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శనివారం నగరంలోని సింగ్‌నగర్ వాంబే కాలనీ ప్రాంతంలో పర్యటించి నష్ట వివరాల డేటా రీవెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు నష్టాల నమోదు ప్రక్రియను దాదాపు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఏ కారణంచేతనైనా నష్టాల వివరాలు నమోదుకాని వారికి సంబంధిత సచివాలయాల ద్వారా మరో అవకాశం కల్పించి క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ బృందాలు పరిశీలించిన వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. నష్ట వివరాలను నమోదుచేసి, నష్టపోయిన ప్రతి బాధితునికీ సాయమందించి వారిని కష్టాల నుంచి గట్టెక్కించి ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకంగా నివేదికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముంపునీటి కారణంగా నష్టపోయిన గ్రౌండ్ ఫ్లోర్ నివాసితులతో పాటు మొదటి అంతస్తులో ఎలాంటి నష్టం జరిగినా.. అలాంటి వాటి వివరాలను కూడా సేకరించి, నివేదికలో పొందుపరచాలని ఎన్యూమరేషన్ బృందాలకు స్పష్టమైన సూచనలు చేయడం జరిగిందన్నారు. ముంపు కారణంగా దెబ్బతిన్న వాహనాలకు, ఇతర ఆస్తులకు ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించాలన్న లక్ష్యంతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ సెంటర్ సెలవురోజులైన శని,ఆదివారాల్లో కూడా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని, ఈ సెంటర్ తర్వాత కూడా యథాతథంగా సేవలందిస్తుందని, బాధితులు ఫెసిలిటేషన్ సెంటర్లో వారికి సంబంధించిన క్లెయిమ్‌లను సెటిల్‌చేసుకోవాలన్నారు. దాదాపు 20 ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు వారి పరిధిలో అప్పటికప్పుడే క్లెయిమ్‌లను సెటిల్ చేసి బాధితులకు సహకరించడం జరుగుతుందన్నారు. సింగ్ నగర్, వాంబే కాలనీ, భవానీపురం, పాయకాపురం, కండ్రిక, వైఎస్ఆర్ కాలనీ, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుసంధానంతో అర్బన్ కంపెనీ యాప్ ద్వారా వివిధ సేవలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. మెప్మా ఆర్పీలు, సిబ్బంది వారి పరిధిలోని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అవసరమైన సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చేస్తున్నామన్నారు. ఈ రిక్వెస్ట్‌ల ఆధారంగా టెక్నీయిషన్లు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, కార్పెంటర్, ఏసీ మెకానిక్, టీవీ టెక్నీషియన్ ఇలా వివిధ సేవలు అందిస్తున్నటు తెలిపారు. దాదాపు 200 మంది టెక్నీషియన్లు ఈ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. అవసరం మేరకు బయట ప్రాంతాల నుంచి కూడా టెక్నీషియన్లను రప్పించి సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో ఆయా కంపెనీలు లేబర్ ఛార్జీల్లో పూర్తిగా, స్పేర్ పార్ట్స్‌లో 50 శాతం మేర రాయితీ కల్పిస్తూ సేవలందించేలా చేస్తున్నామని కలెక్టర్ సృజన వివరించారు. కలెక్టర్ సృజన వెంట విజయవాడ నార్త్ తహశీల్దార్ సీహెచ్ శిరీషా దేవి, ప్రత్యేక అధికారులు ఎ.హరికృష్ణ, భారతి, ఆర్ఐ జి.వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.....

## -పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి పూర్తి స్థాయిలో రైతుల మోటార్లకు సోలార్ పంపు సెట్ల ఏర్పాటు....

## -ఎల్లంపల్లి భూ నిర్వాసతులకు 18 కోట్ల పరిహారం అందజేత....

## -ధర్మారం మండలంలో పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..





రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మారం మండలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ నంది మేడారం హెలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. మేడారం వద్ద 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్కెనపల్లి గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, వెల్గటూరు, గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత పాలకులు సృష్టించిన అపోహలను పటాపంచలు చేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.2030 నాటికి ఉండే విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ దాని సాధన దిశగా గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ ఎనర్జీ మొదలగు రంగాలలో దాదాపు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలలోని రైతుల మోటార్లకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేయబోతున్నామని ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. రైతులకు పంటలతో పాటు విద్యుత్తు తో కూడా ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ విప్ అభ్యర్థన మేరకు మేడారం గ్రామంలో పూర్తి స్థాయిలో రైతులకు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు . రాష్ట్రంలోనే కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పవర్ అంశంలో దేశానికి తెలంగాణను మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకొని రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఈ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ధర్మారంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 2 నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. దశాబ్ది కాలం పైగా పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణానికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న భూసేకరణ నిధులను చెల్లించడానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ కింద అతి తక్కువ సమయంలో 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసామని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పంటల బీమా పథకం క్రింద రైతుల పక్షాన ప్రీమియం ప్రజా ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్ లో నిధులు కేటాయించామని , సర్వే పనులు పూర్తి చేసిన తరువాత నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మండల వాగు ఎల్లంపల్లి లిఫ్ట్ సంబంధించి సబ్ స్టేషన్ నిర్మిస్తే వేల ఎకరాల నీరు పారుతుందని అందిన ప్రతిపాదనల మేరకు సబ్ స్టేషన్ ను వెంటనే మంజూరు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మన రాష్ట్ర సీఎం, పరిశ్రమల శాఖ మంత్రి అమెరికా, కొరియా దేశాలలో పర్యటించి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడుల ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో సమీకృత గురుకుల భవన నిర్మాణాన్ని త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 10 సంవత్సరాల పాటు పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మంత్రుల వెంబడి తిరిగి, 18 కోట్లు సాధించడంలో ప్రభుత్వ విప్ కృషి ప్రశంసనీయమని మంత్రి తెలిపారు. టేయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా మంథని పెద్దపెల్లి ,రామగుండం, ధర్మపురి నియోజకవర్గాలు సాగునీరు స్థిరీకరణ అవుతుందనే ఉద్దేశంతో సాగునీటి మంత్రి కి ప్రతిపాదనలు సమర్పించి, ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో నిధులు కేటాయించామని, సర్వే పనులు పూర్తి చేసిన తర్వాత ప్రతిపాదనలు రూపొందిస్తామని మంత్రి తెలిపారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ చేస్తున్నామని, సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాకపోతే వాటిని పరిష్కరించి, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు చేస్తామని అన్నారు. ఎల్లంపల్లి భూ నిర్వాసితుల సమస్యల సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారం అందించే అంశంలో ఆర్డిఓ, కలెక్టర్ చే నివేదిక తప్పించుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు. 800 మెగావాట్ల నూతన విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మంజూరు చేసామని అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్లంపల్లి భూ నిర్వాసతుల సమస్య పరిష్కారం దిశగా చేగ్యాం గ్రామంలో 126 ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్ భూ నిర్వాసితుల సమస్య ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా తెప్పించుకొని మరో 7 కోట్ల నిధులను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. ధర్మారం మండలంలో ఐటిఐ లేదా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లి గ్రామం దగ్గర కొత్తపల్లి కాల్వ పెండింగ్ పనులు మరో 7 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే పూర్తవుతాయని , దీని వల్ల దాదాపు 10 వేల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి ఆయకట్టు స్థిరీకరణ చెందుతుందని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఉపముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డిఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వరద బాధిత దైవజనులకు చేయూత



రేపల్లె సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో దైవ సేవ చేస్తున్న దైవజనులు వరదల్లో అనేక ఇబ్బందులు ఎదు ర్కొన్నారని జెబీయం చర్చి పాస్టర్ కట్టుపల్లి విజయరాజు తెలియ జేశారు శనివారం రేపల్లె నేతాజీ నగర్ జేబియం చర్చి నందు వరద బాధితులైన దైవ జనులకు రైసు ,నిత్యవసర సరుకులు అందించారు ఈకార్యక్రమందైవజనులు పాస్టర్ కట్టుపల్లి విజయరాజు రేపల్లె పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అని తెలిపారు ఈ కార్యక్రమంలో దైవజనులు పాల్గొన్నారు...

# మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తే శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.



నార్పల సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వినాయకుని నిమజ్జనం చేద్దామంటే నీటి కుంటల్లో కానీ, చెరువుల్లో కానీ, హెచ్ ఎల్ సి లో కాలువల్లో గాని నీళ్లు లేకపోవడంతో నీళ్లు లేని హెచ్ ఎల్ సి కాలువలోనే వినాయక విగ్రహాలను వదిలిపెట్టి రావడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినాయకుని నిమజ్జనం చేయడానికి నీళ్లు లేకపోవడం ఆవేదన కలిగిందని పలువురు అంటున్నారు. పరమేశ్వరుడైన దయ తలచి నీటిని వదలాలని ప్రజలు కోరుతున్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి అధ్యక్ష సహాయ కార్యదర్శులు ప్రసాద్, సిరాజు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డు నుండి ప్రైవేట్ సంస్థలకు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త సంతకాలను సేకరణ లో భాగంగా ఆత్మకూరు మండలం మూలమల్ల మోట్లంపల్లి గ్రామాలలో భవన నిర్మాణ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలు అనేక పోరాటాల ఫలితంగానే నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ సంక్షేమ బోర్డు ద్వారా శేషు నుండి వచ్చిన డబ్బుల ద్వారా ప్రస్తుతం చాలామంది నిర్మాణరంగ కార్మికులకు ప్రసూతి పెళ్లికానుక ప్రమాద సహజ మరణాలకు 30000 ఆరు లక్షలు బోర్డు నుంచి వస్తున్నాయని తెలిపారు. అయితే ప్రభుత్వాలు కుటిలపూరితంగా ఈ సంక్షేమ బోర్డును ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు టెండర్లు ఆహ్వానిస్తున్నాయని ఆరోపించారు టెండర్లను కాంట్రాక్టర్లకు ఇచ్చి తమ ఇష్టానుసారంగా వ్యవహరించేందుకు ప్రణాళిక రచించి ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పచెబుతున్నారని ఆరోపించారు దీనికి వ్యతిరేకంగాని రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టినట్లు వారు తెలి. ఇలా చేయడం కార్మిక రంగాలకు తీవ్ర నష్టాన్ని వెలిగిస్తాయని ఇప్పుడు సంక్షేమ బోర్డు ద్వారా అమలు అవుతున్నట్లు గాని ఎప్పటికీ అమలు చేయాలని కార్మిక సంఘాలను ఇందులో ప్రాతినిధ్యం వహించేటట్టు చూడాలని శశి డబ్బులు కోట్లలో ఉన్నాయని ఇప్పటికీ పెన్షన్ ఉండడం లేదని ఆరోపించారు భవన నిర్మాణ కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గానికి చెందిన ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేనిపాక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ప్రగతి శీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘంరాష్ట్ర సహాయ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నయ్య, మండల నాయకులు పేతురు,శ్రీను, శంకర్, గ్రామ నాయకులు లక్ష్మన్, నాగరాజు, వెంకటన్న రాములు కురుమూర్తి లాలన్న ఆనందు రంగన్న పాల్గొన్నారు.

# ఆరో వార్డులో ఘనంగా నవరాత్రోత్సవాలు



చొప్పదండి, సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డు డబుల్ బెడ్ రూం ల పరిధిలో విగ్నేశ్వర నవరాతరోత్సవాలు ఘనంగా నిర్వహించారు.4 వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విగ్రహ దాత...గుడ్ల సంజన,అన్న ప్రసాద దాత కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు లు సహకరించారు.ఈ కార్యక్రమంలో గున్నాల సతీష్,చిలుముల కనకయ్య,కాంపెల్లి ఆనంద్,దీకొండ మల్లయ్య,నాంపల్లి వడ్లూరి మల్లేశం, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో డీజే లు నిషేధం

## నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి సీఐ చేరాలు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల వినాయక మండప నిర్వాహకులకు మరియు డీజే ఓనర్లు, ఆపరేటర్లకు హసన్ పర్తి పోలీసులు వారికి వినాయకుని నిమజ్జనం లో డీజే లు పెట్టకూడదని వారికి అవగాహన పరచడం జరిగింది ఒకవేళ ఎవరైనా పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు ముఖ్యంగా ఎల్లుండి తేదీ 16.9.2024 నాడు నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో గణేష్ మండప నిర్వాహకులు, సభ్యులు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు అనంతరం నిమజ్జన కార్యక్రమంలో మండల పరిధిలోగల డీజే ఓనర్లను,మరియుఆపరేటర్లను గణేష్ నిమజ్జన కార్యక్రమం దృష్ట్యా తాసిల్దార్ హసన్ పర్తి ముందు బైండోవర్ చేయడం జరిగింది.ఎవరైనా గణేష్ మండప నిర్వాహకులు గాని డీజే ఓనర్లు గాని ఆపరేటర్లు గాని అత్యుత్సాహంతో నిమజ్జన కార్యక్రమంలో డీజే లు పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. ఈ కార్యక్రమంలో సీఐ చేరాలు, ఎస్సైలు దేవేందర్, రవి, సిద్దయ్య, సిబ్బంది, ఎమ్మార్వోతదితరులు పాల్గొన్నారు

# కుందేరు కాల్వబావిలో యువకుని మృతదేహం లభ్యం



వేటపాలెం, సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : మండలంలోని చెల్లారెడ్డి పాలెం పంచాయితీ పరిధిలో కుందేరు కొత్త కాలువను దాటే స్థలంలో ఉన్న బావిలో శనివారం యువకుని మృతదేహం లభ్యమయిందని వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ



సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చీరాల రూరల్ సిఐ నిమ్మగడ్డ సత్యనారాయణతో పాటు చేరుకొని యువకుని మృతదేహాన్ని వెలికి తీయడం జరిగిందన్నారు. మృతుడు లక్ష్మణాచారి (18) గ్రామంలోని ఇందిరా నగర్ కాలనీ వాసిగా గుర్తించడం జరిగిందని, మృతుని తల్లిదండ్రులను పిలిచి విచారించగా వారి కుమారుడు చెడు వ్యసనాలకు అలవాటై ఉన్నాడని గత వారం రోజులుగా ఇంటికి రాలేదని తెలిపారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటన ప్రశాంతంగా పూర్తి అయిన నేపథ్యంలో హెూం గార్డ్ అధికారి నుండి, ఉన్నత అధికారులకి అభినందనలు తెలిపిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్....

రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల పరిధిలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు , పెద్దపల్లి ఎంపి వంశీ , ఎమ్మెల్యే లు,శనివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. వారి పర్యటన సందర్భంగా భద్రత పరమైన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే



మార్గాలపై, డిప్యూటీ సీఎం పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, అధికారులకు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బీడీ టీం సిబ్బంది కి కాన్వాయ్ సిబ్బందికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



# మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నాం....

## -బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పొట్లాడుకుంటే కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారు....

## -అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లలాగ పనిచేస్తున్నాం....



ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.

రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున ధర్మారం మండలంలోని మేడారం, కటికేనపెల్లిలో 33/11 సబ్ స్టేషన్ల శంకుస్థాపన, ధర్మారం మార్కెట్ యార్డులో గొల్లపెల్లి, ధర్మారం,వెల్గటూర్ మండలాలకు చెందిన నూతన మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ,ఎంపీ గడ్డం వంశీ ,ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి, మంత్రి హెలిప్యాడ్ వద్ద లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.అనంతరం నంది మేడారం వద్ద నూతనంగా నిర్మించనున్న 33/11 సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు,తదుపరి కటికెనపల్లి వద్ద నూతనంగా నిర్మించనున్న 33/11 సబ్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.శంకుస్థాపనకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కీ.శే నరేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్మారం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన గొల్లపల్లి,ధర్మారం,వెల్గటూర్ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులు అయిన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం చెగ్యం భూ నిర్వాసితులకు సంబంధించి ఇటీవల లక్ష్మణ్ కుమార్ చొరవతో మంజూరు అయినా 18 కోట్ల రూపాయల చెక్కును జిల్లా అధికారులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.

ధర్మారం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరై,నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైనందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి కి ,మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి,ఎంపి వివేక్ కి,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ధన్యవాదాలు తెలుపుతున్నామని,ధర్మపురి నియోజక వర్గానికి ఒక ఐటిఐ కళాశాలను మంజూరు చేయాలని,అదే విధంగా పత్తిపాక రిజర్వాయర్ పనులను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, చెగ్యం ముంపు బాధితులకు పరిహారం మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నమని, ఇటీవలే ముక్కట్రావ్ నిర్వాసితులకు పరిహారాన్ని మంజూరు చేయించి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని,రాని వారికి కూడా త్వరలోనే పరిహారం అందేల చూస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

**మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ.**

త్వరలో పత్తిపాక రిజర్వాయర్ కోసం కార్యాచరణ చేస్తామని,అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో మార్పు కోసం ముందుకు వెళ్తున్నామని,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పొట్లాడుకుంటే కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారనీ,సాంకేతిక జాప్యంతో రుణ మాఫీ ఆలస్యం అవుతుందనీ,నూటికి నూరుశాతం అమలు చేసి తీరుతామని, అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళలాగ పనిచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని,దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని, రుణమాఫీ విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదనీ,రైతుల పక్షాన ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లించనుందనీ, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామని ,మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్



ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని, దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులు,



పటాన్చెరువు నియోజకవర్గం, సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న హిందూ స్మశానవాటికలో అభివృద్ధి లో భాగంగా ఈరోజు 20.00 లక్షలతో సుమారు 100 మీటర్ల సీసీ రోడ్ కొరకు శంకుస్థాపన చేసి ప్రారభించిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.అలాగే అన్ని హంగులతో ఎక్కడ లేని విధంగా హిందూ స్మశానవాటికను తీర్చిదిద్దుతా అని కార్పొరేటర్ గారు తెలిపారు.అలాగే నూతన బోర్వెల్,వెయిటింగ్ హాల్,గార్డెనింగ్,వాల్ పెయింటింగ్, కమాన్,శివుడి,కాటికాపరి విగ్రహాలు కొరకు ప్రతిపాదన పూర్తి చేసి త్వరలోనే నిధులు మంజూరు చేయించి ప్రారంభిస్తాం అని కార్పొరేటర్ తెలిపారు.వారితో ఏఈ ప్రభు,సీఎం మల్లేష్,బుల్లా అశోక్,బల్ల నర్సింగ్ రావు,సుంకు స్వామి,నర్సింహా,నాగరాజు,కృష్ణ,శిరోమణి,ఎల్లం,నిఖిల్,రఫీ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు....

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం దివ్యాంగుని ధాతృత్వం



కరీంనగర్,సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : గంగాధర మండలానికి చెందిన గర్శకుర్తి కమటం రవీందర్-లత కుమారుడు అనిల్ కుమార్ పుట్టుకతోనే దివ్యంగుడు.కానీ ఇతని మనసు మేలిమి బంగారం అంటున్నారు స్థానిక ప్రజలు. దయా హృదయం గల అనిల్ తనకు వచ్చిన జీతం లో అనాధలకు,ప్రభుత్వ స్కూల్ కు , విద్యార్థులకు స్వతంత్ర దినోత్వవ వేడుకల రోజున పిల్లలకు ఆటల పోటీ లు గెలిచిన వారికి సొంత ఖర్చులతోటి బహుమతులు ఇస్తూ ఉంటాడు.గర్శకుర్తి ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదానంలో కరెంటు స్తంభాలు వేపించి వాటికి ఎల్ఈడి లైట్లు 50వేల రూపాయలు ఖర్చు పెట్టారు , గంగాధర మోడల్ స్కూల్ వాష్రూమ్ కోసం 40 వేల రూపాయలు డొనేట్ చేశారు. వాటర్ ప్లాంట్ 30,000/- రూపాయలు,కేర్ నియో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ 9000/- రూపాయలు ఆర్థిక సాయం చేశారు ,అంగన్వాడి పాఠశాలకు కుర్చీలు, బీరువా ఇలా చెప్పుకుంటూ పోతే అతడు దాన కర్ణుడే అని చెప్పుకోవచ్చు వచ్చిన జీతం లో డబ్బులు ఖర్చు పెట్టడం అంటున్న ప్రజలు ప్రభుత్వ పాఠశాల టీచర్లు తోటి విద్యార్థులు చాలా గర్వపడుతున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్ చెకప్ లు రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదు...!

## కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ హెచ్చరిక..!.



రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : సింగరేణి రామగుండం ఆర్జీ వన్ పరిధిలో సివిక్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకపల పేరుతోవేదించొద్దని, మెడికల్ చెకప్ విషయంలో సింగరేణి యాజమాన్యం పునరా ఆలోచన చేయాలని, డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కదారి సునీల్, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్, శనిగల శ్రీనివాస్, అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ, మెడికల్ చెకప్ లు వెంటనే,రద్దు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 25, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎలాంటి చట్టబద్ధ హక్కులకు నోచుకోక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరుగక, ఒకపక్క ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే మెడికల్ చెకప్ ల పేరుతో ఉద్యోగ భద్రతకు, అభద్రత నెలకొనే పరిస్థితులు ఉన్నాయని యాజమాన్యం సహృదయంతో రామగుండం ఆర్జీవన్ లో జరుగుతున్న మెడికల్ టెస్టులను వెంటనే రద్దు చేస్తూ, సర్కులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఐక్యంగా మెడికల్ చెకప్ లకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మెడికల్ చెకప్ లు నిరసిస్తూ సెక్టర్ వన్ సెక్టర్ టు సివిక్ మెయింటెనెన్స్ కార్మికులు పోస్ట్ ఆఫీస్ దగ్గర నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమరమ్మ, చంద్రారెడ్డి,సతీష్ సారయ్య, రమ కేతమ్మ,సుధాకర్,లక్ష్మి, దుర్గయ్య, శ్రీనివాస్,శేషు, తదితరులు పాల్గొన్నారు.

# బండివారిగూడెం పంచాయతీ లో సర్పంచ్ సెక్రెటరీ ఆధ్వర్యంలో శానిటైజేషన్ కార్యక్రమం



టి. నరసపురం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలం బండి వారి గూడెం గ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా వరద పీడిత గ్రామాలకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బండి వారి గూడెం గ్రామపంచాయతీని వరద పీడిత గ్రామంగా ఇటీవలే ప్రకటించడం జరిగింది ఒక్కో గ్రామానికి 1 లక్ష రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది అందులో భాగంగా బండి వారి గూడెం గ్రామ పంచాయతికి ఒక లక్ష రూపాయలు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ సెక్రటరీ ఎంఎల్ఏ చిర్రి బాలరాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. గ్రామంలో మొన్న కురిసిన అతి వర్షాలకు గ్రామ పంచాయితీ సర్పంచ్ టిరీష ,సెక్రటరీ అధ్వర్యంలో గ్రామమంతట శానిటైజేషన్, గ్రామపంచాయతీ పరిధిలోని నాయకులగూడెం, గంగినేడి పాలెం, సోముపాలెం, సీతంపేట, గ్రామాలకు దగ్గరుండి సెక్రెటరీ సర్పంచ్ పర్యవేక్షించడం జరిగింది, గ్రామం అంతటా కూడా వర్షాకాలం కారణంగా దోమలు వెదజల్లకుండా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాల విజృంభణ కారణంగా బ్లీచింగ్ పౌడర్ తో గ్రామం అంతటా కూడా పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగలక్ష్మి, మరియు సర్పంచ్ టిరిష ,కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు, సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు,

# తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర

## - కార్పొరేషన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్

## -చల్లా నరసింహ రెడ్డికి జన్మదినశుభాకాంక్షలు తెలిపిన

## -చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్షన్ కార్పొరేషన్ చైర్మన్ చలన్ నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్లే అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భారత్ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో చల్ల నరసింహారెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రతి గ్రామంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉండి ఇలాంటి సమస్యలు ఉన్న ఎల్లవేళలా భయ్యా అధికారులకు విన్నవించంగా ఉండే చలన్ నరసింహ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి జన్మదిన పండుగలు చల్ల నరసింహారెడ్డి ప్రతి సంవత్సరము ఒక పండుగలా నిర్వహించుకోవాలని వారి కుటుంబ సభ్యులకు తెలుపుతూ వారికే కాకుండా చేవెళ్ల నియోజకవర్గంలో గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా తెలిపారు. వీరితో పాటుగా పాల్గొన్న మండల అధ్యక్షులు మాణయ్య , ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి , బాకరం మహేందర్ రెడ్డి , కనక మామిడి రమణ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు......

# ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ అధ్యక్షుడు ఈదునూరిమల్లేష్ -జమున దంపతులు...



రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ అధ్యక్షుడు ఈదునూరిమల్లేష్ జమున దంపతుల ఆధర్యంలో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మనాలి ఠాకూర్ , ఎన్టిపిసి టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాషా, రమేష్, యూత్ సభ్యులు జుల అవినాష్ , పల్లికొండ నర్సింగ్, నాస నరేష్ ,సునీత, బూడిద సతీష్, జూల విజయ్ ,రాము, యూత్ అనేకమంది కార్యవర్గ సభ్యులు, అనేకమంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

## అమరచింత ఎస్సై బి సురేష్



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : నేడు అమరచింతలో జరిగే గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ బందోబస్తు చేపట్టినట్లు ఎస్సై బి సురేష్ తెలిపారు. భక్తులు ప్రశాంత ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేటందుకు సహకరించాలని కోరారు. పోలీసు సూచనలకు ఆదేశాలకు అనుకూలంగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొన్నట్లయితే అటువంటి వారిని గుర్తించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పట్టణంలోని పెద్దలు ఆదర్శంగా నిలవాలని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని ఎస్సై కోరారు.

## జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమం

### నులిపురుగు నివారణ మందులు పంపిణీ.



ఏలేశ్వరంసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :ఏలేశ్వరం మండలంలోని సిరిపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్య శాఖ మరియు విద్యా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జాతీయ నులి పురుగుల నివారణా కార్యక్రమం"లోఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నులి పురుగు కారణంగా విద్యార్థులలో రక్తహీనత, ఆకలి లేమి వంటి అనేక సమస్యలు వస్తాయని ప్రతి విద్యార్థితోను నులి పురుగు నివారణ మాత్రలు ఉపాధ్యాయులు విధిగా మింగించాలని అన్నారు. మండలంలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నులిపురుగుల నివారణ కొరకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి నాయకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.



ఏలేశ్వరం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :ఏలేశ్వరం స్థానిక సాయి శంకర్ నేత్రాలయం నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ప్రొఫెసర్ ఎన్.వి.బి.ఎస్.ఎస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉచిత కంటి వైద్య చికిత్స శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు జరిపి 50 మంది వృద్ధులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా 20 వితంతువులుకు చీరలు పంపిణీ చేశారు. వారికి అవసరమైన మందులు మందులు కూడా వితరణ చేశారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గురుకుల పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో వైస్ గవర్నర్ లయన్ సుబ్బరాజు, ఏలేశ్వరం లయన్స్ క్లబ్ సెక్రటరీ వూర రాజబాబు,ట్రెజరర్ కప్పల నాగభూషణం,జ్యోతుల శ్రీనివాస్ అలమండ దుర్గాప్రసాద్,సూర్య గోపీ, వూర నాని,అప్పన్న బాబు తాండూరు రాము,గొల్లపూడి గణేష్ అమృత పిల్లలు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సునీల్,డెంటల్ డాక్టర్ అఫ్జల్ ఖాన్ మొదలగువారు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ షాక్ తో జూకానోళ్ల వెంకటరెడ్డి

### రెండు ఎద్దులు బలి..

### విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్కు కంచ వేయక పశువులను బలిదానం చేస్తున్న విద్యుత్ లైన్మెన్లు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా వివిధ మండలాల పరిధిలో విద్యుత్ అధికారులు పంటపొలాల దగ్గర ట్రాన్స్ఫార్మర్లు నిర్మిస్తున్నారు తప్ప వాటికి జాలీలు వేయకుండా మళ్లీ పోతున్న దృశ్యం ఈరోజు నవాబుపేట మండల కేంద్రంలోని లింగంపల్లి గ్రామంలో పంట పొలాల కొరకు బోరు నిర్మించిన సందర్భంగా విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ నిర్మించారు కానీ దానికి చుట్టూ జాలి నిర్మించాలని రైతులు అధికారులను వేడుకున్న సరేలే చేద్దాం ఈరోజు రేపు అంటూ గడుస్తున్న ట్రాన్స్ఫార్మర్లకు మాత్రం జాలి దిక్కులేదు జిల్లా పరిధిలోని గత కొన్ని సంవత్సరాల నుండి రైతులు వేడుకుంటున్న సందర్భంగా బోరు బావి దగ్గర ట్రాన్స్ఫార్మర్ నిర్మించడమే తప్ప కాని దాని చుట్టూ జాలి నిర్మించలేకపోయినా విద్యుత్ అధికారులు గతంలో ఎన్నో బోర్ల దగ్గర పశువులు బలిదానమైన ప్రభుత్వానికి మాత్రము అంతు పట్టడం లేదని ఆయా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. కనీసం ఇప్పటికైనా ఈ రెండు ఎద్దుల విలువ లక్ష యాభై వేల రూపాయలు ఉంటుంది మేము బోరు వేసుకున్న పాపానికి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ మేతమేసుకుంటూ వెళ్లి ఆ పశువులు ట్రాన్స్ఫార్మర్ తాకగానే బలైపోయిన సంఘటన లింగంపల్లి గ్రామంలోని జూకానోళ్ల వెంకటరెడ్డి తన పొలంలో వ్యవసాయ పనులు చేసి రెండు ఎడ్లను పక్కన ఎడ్లకోటాన్ని నిర్మించరూ. ఎప్పటి లాగానే పొలం పనులు చేసి సాయంత్రం పూట కుటుంబంలో ఎడ్లను బంధించి ఇంటికి వెళ్ళాడు మధ్యాహ్నం ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి ఆ కొట్ట ములోనుండి నుండి ఎద్దులు తెంపుకొని కూటి కోసం కోటి తిప్పలు అంటూ మీతం నేర్చుకుంటూ బోరు దగ్గరకు వెళ్లి మేతమేస్తున్నాయి అంతలో ట్రాన్స్ఫారం షాట్ తగిలి అక్కడే రెండు ఎద్దులు మరణించాయి. ఇంటి నుండి వెంకటరెడ్డి వచ్చేసరికి ఎద్దులు ట్రాన్స్ఫారం ముందు మరణించగా బోరు నా లబోదిబోమంటూ వెంకట్ రెడ్డి ఏడ్చుకుంటూ తోటి రైతులకు సమాచారం ఇచ్చారు అంతలో గ్రామ పరిధిలోని రైతులందరూ ట్రాన్స్ఫారం దగ్గరికి వచ్చి ఎద్దులు మరణించినచో ప్రజలందరూ అయ్యో అంటూ ఏడవ సాగారు. కానీ ఇంత జరిగిన విద్యుత్ అధికారులకు మాత్రం ఎలాంటి ట్రాన్స్ఫర్ లకు జాలీలు వేద్దామన్న ఆలోచన అధికారులకు రావడం లేదంటూ ఆయా గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇంత జరిగిన కనీసం జిల్లా పరిధిలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ జాలి వేయించాలని కోరుచున్నారు. లింగంపల్లిలో రెండు ఎద్దులు విద్యుదాఘాతానికి బలైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రైతు జూకనోళ్ల వెంకట్రెడ్డి కథనం ప్రకారం. ఎప్పటిలాగే శుక్రవారం కూడా ఎద్దులను మెత్త మేయడానికి పొలం పరిసరాలలో ఎద్దులను వదిలేశారు. దీంతో అవి గడ్డి మేస్తూ పరిసరాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మారు వద్దకు మేతకోసం వెళ్లాయి. ఈ నేపథ్యంలో రెండు ఎద్దులు విద్యుదాఘాతానికి గురై అక్కడికి అక్కడే మృతి చెందాయి. వాటి విలువ దాదాపు లక్ష రూపాయలకు పైగా ఉంటుందని రైతు వెంకట్ రెడ్డి తెలిపారు. అయితే ఈలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ఉండాలంటే ట్రాన్స్ఫార్మార్లకు కంచే ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎద్దులను అప్పు చేసి కొన్నానని విధి వక్రీకరించి తీవ్ర నష్టాన్ని కలుగ చేసిందని చెప్పారు. ఎద్దులను ఎంతో ప్రేమగా పోషించానని ఆయన బాధాప్త హృదయంతో తెలిపారు.

## పట్టణ చౌరస్తా వద్ద, గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్....



రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : ఈనెల 16న. జరగనున్న సామూహిక వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ తో పాటు పార్టీ శ్రేణులు పరిశీలించారు. ప్రధానంగా గోదావరిఖని పట్టణ చౌరస్తా పరిసరాలను శనివారం రాత్రి ఎమ్మెల్యే పర్యవేక్షించారు. వివిధ కాలనీల నుండి వినాయక విగ్రహాలు శోభ యాత్ర గా బయలుదేరి, పట్టణంలోని చౌరస్తా మీదుగా గోదావరి నది బ్రిడ్జి వద్దకు చేరుకుంటాయి. వంతెన నుండి గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నారు. అయితే దీనికి సంబంధించి పట్టణ చౌరస్తాలో లైటింగ్, వినాయక విగ్రహాలను తరలించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యుత్ తీగలు తగలకుండా



జాగ్రత్తలు, స్థలం, రహదారిని పరిశీలించారు. చౌరస్తాకు చేరుకున్న వినాయకులకు స్వాగతం పలికి వెంటనే గోదావరి నదికి పంపించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. 16న. సాయంత్రం లోగా విగ్రహాలను నిమజ్జనం చేయాలని వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుగా పోలీసు బందోబస్తు తో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకొని, సహకరించాలన్నారు. నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు .

# ఆన్లైన్ గేమింగ్ కంపెనీలకు షాక్

# రూ. 55 వేల కోట్ల పన్ను చెల్లించాల్సిందే..!

కొత్తగా తెచ్చిన జిఎస్టి నిబంధనల ప్రకారం ఆన్లైన్లో ఆడే ప్రతి గేమ్కు అంటే రమ్మీ సర్కిల్, డ్రీమ్ వంటి ఆన్లైన్ గేమ్స్ పై పందెం వేసినా ప్రతి పైసా పైనా కూడా పన్ను చెల్లించాల్సి ఉంటుందంట. తాజాగా, జిఎస్టి నిబంధనల ప్రకారం జారీ చేసిన ప్రీ షోకాజ్ నోటీసు ఇప్పడు అమలులోకి వస్తున్నాయి. వీటికి సంబంధించిన మరికొన్ని నోటీసులు త్వరలో ముందుకు రానున్నాయి. అవి మొత్తం ఒక లక్ష కోట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఒక కంపెనీకి ఇచ్చిన గరిష్ట పన్ను నోటీసు ఇదే..

ప్రస్తుతం ఆన్లైన్ గేమింగ్ కంపెనీలపై ఆదాయపు పన్ను శాఖల కన్ను పడింది. అందుకే, నోటీసుల వేట మొదలుపెట్టింది. తాజాగా, డ్రీమ్ 11కి 25 వేల కోట్లు చెల్లించాలంటూ నోటీసులు అందాయి. కొత్త నిబంధనాల ప్రకారమే ఈ నోటీసులు అందాయి. వెయ్యి కోట్ల టర్నోవర్ ఉన్నాఆన్లైన్ గేమింగ్ కంపెనీలపై ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహిస్తుంది. ఇప్పటివరకూ చేసినా దాడుల్లో సుమారు రూ.55,000 కోట్లను ఆదాయశాఖ వసూలు చేసింది. పన్నులు చెల్లించని కంపెనీలకు ముందస్తుగా నోటీసులు జారీ చేసింది. అయినా పట్టించుకోని వారిపై ఆదాయపు పన్నుశాఖ దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగానే భారత క్రికెట్ జట్టు అడ్వర్టైజింగ్ పార్టనర్ డ్రీమ్ 11'కి రూ. 25,000 కోట్లు చెల్లించాలంటూ నోటీసులు అందాయి. దేశ చరిత్రలో ఒక కంపెనీకి ఇచ్చిన అత్యంత గరిష్ట పన్ను నోటీసు ఇదేనని విశ్లేషకులు అంటున్నారు.

### గేమింగ్ కంపెనీకి నోటీసు..

ఏఏ కంపెనీలకు ఎంత పన్ను నోటీసులు అనే విషయాన్ని ఓసారి పరిశీలిస్తే.. ఇందులో భాగంగానే కొన్ని కంపెనీలకు పదివేల కోట్ల



చొప్పున జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ముంబై కార్యాలయం గత శుక్రవారం ఈ మొత్తానికి నోటీసు జారీ చేసింది. వీటి విలువ దాదాపు 55000 కోట్లు కావడం విశేషం. ఇంకా ఇందులో మిగిలిన కంపెనీల గురించి చూస్తే 'డ్రీమ్ 11'కి రూ.25000 కోట్లు, 'రమ్మీ సర్కిల్', 'మై 11 సర్కిల్' తదితర సంస్థలకు చెందిన 'ప్లే గేమ్స్ 24ఠ7'కి రూ.20000 కోట్లు. మరికొద్ది రోజుల్లో బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ కార్యాలయాల నుంచి కూడా నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత జారీ చేసిన పన్ను నోటీసుల మొత్తం రూ. 1 లక్ష కోట్లు దాటవచ్చని అంచనా వేస్తున్నారు.

### ముందస్తు నోటీసు గురించి తెలుసా..

పన్ను విషయంలో తుది నోటీసుకు ముందు పన్ను శాఖ ముందస్తు నోటీసు జారీ చేస్తుంది. ఇందుకు సంబంధించి ఆయా సంస్థల నుంచి సమాచారం సేకరించి వారితో చర్చలు నిర్వహిస్తారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోతే తుది నోటీసు జారీ చేస్తారు. అనవసరంగా కోర్టుకు హాజరుకాకుండా ఉండేందుకు ఈ ముందస్తు నోటీసు ఇస్తారు. మరోవైపు కంపెనీ నోటీసును సవాలు చేస్తూ డ్రీమ్ 11 బాంబే హైకోర్టును ఆశ్రయించింది.

### పందెం మొత్తంపై పన్ను..

జిఎస్టి ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ బోర్డ్ ఇటీవలి తీసుకున్న నిర్ణయం ప్రకారం, ఆన్లైన్ గేమ్లో గెలిచిన మొత్తంపై మాత్రమే కాకుండా పందెం మొత్తంపై కూడా 28 శాతం జిఎస్టి విధించనున్నారు. ఈ నిర్ణయానికి అనుగుణంగా ఆన్లైన్ గేమింగ్ కంపెనీలకు ఇప్పటివరకు జరిగిన బెట్టింగ్ల ఆధారంగా ప్రీ-షోకాజ్ నోటీసు జారీ చేయబడింది. కంపెనీలు స్పందించేందుకు ఆయా కంపెనీలకు వారం రోజుల గడువును కూడా ఇచ్చాయి.

## డబుల్ ధమాకా ఇలా చేస్తే రూ.5 లక్షలు కాదు.. రూ.10లక్షల వరకు ఇన్కం ట్యాక్స్ ఉండదు

సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ మధ్య వేతన జీవులకు, రైతులకు, సామాన్యులకు భారీ ఊరట కల్పించారు. సాధారణంగా ఎవరైనా ఎన్నికలకు ముందు ఇలాంటి ప్రయత్నాలు చేస్తారు. రాజకీయాల్లో ఇది సహజమే. అయితే భావి భారత్ కోసం నాలుగేళ్ల పాటు మోడీ ప్రభుత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుందని, ఇప్పుడు సరికొత్త భారత్ను నిర్మించేందుకు... మరోసారి అధికారంలోకి రావాలని, అందుకు అన్ని పార్టీల్లాగే వరాలు కురిపించక తప్పదన ఈ ప్రభుత్వం గుర్తించిందని అంటున్నారు. మూడింట ఈ రెండు కీలక ప్రకటనలు ఐదు ఎకరాల్లోపు ఉన్న రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రూ.6వేలు ఇస్తామని ప్రకటించారు. దీంతో 12 కోట్ల మంది రైతులు లబ్ధి పొందనున్నారు. అసంఘటిత కార్మికులు మన దేశంలో అధికం. వీరిలో చాలామంది అరవయ్యేళ్లు దాటినా ఇంకా చిన్నాచితకా పనులు చేస్తారు. వీరి కోసం మంచి పథకం తెచ్చింది. అరవైఏళ్లు నిండిన వారందరికీ ప్రతి నెల రూ.3వే పింఛన్ వచ్చే విధంగా రూపొందించారు. నెలసరి ఆదాయం రూ.15వేలు లోపు ఉండే వారు నెలకు రూ.100 చొప్పున ప్రీమియం చెల్లిస్తే 60 ఏళ్ల తర్వాత రూ.3వేల పింఛన్ వస్తుంది. ఈ నిర్ణయంతో పది కోట్ల మంది ప్రయోజనం పొందుతారు. లో కొత్త పథకం ప్రారంభం.. లక్ష ఆర్థిక సాయంతో ... అర్హతలు ఇవే.. నిరుద్యోగులకు శుభవార్త.. ఎస్బిఐలో 1,040 ఉద్యోగాలకు నోటిఫికేషన్.. రూ.5 లక్షల ఆదాయంపై మినహాయింపు ఇక మరో కీలక ప్రకటన ఆదాయపన్ను పరిమితి మినహాయింపు. ఆదాయ పన్ను మినహాయింపు రూ.5 లక్షల వరకు ఇచ్చారు. ఇప్పటి వరకు ఉన్న శ్లాబ్ రేట్ ప్రకారం ఆదాయం రూ.2.5 లక్షల నుంచి రూ. 5 లక్షలలోపు ఉంటే రూ.12,500 పన్ను విధించారు. ఇప్పుడు దానిని రెండింతలు చేసి వార్షికాదాయం ఉన్న వారికి భారీ ఊరటనిచ్చింది కేంద్ర ప్రభుత్వం. దీంతో రూ.5 లక్షలకు చేరింది. రూ.6.50 లక్షల వార్షిక ఆదాయం కలిగిన వారు మాత్రం పెట్టుబడులు పెట్టడం ద్వారా పన్ను మినహాయింపు సౌలభ్యాన్ని పొందవచ్చు. ఆ తర్వాత మిగిలిన మొత్తం పన్ను పరిధిలోకి వస్తుంది. తనపై కుట్ర చేసిన హీరో కర్మ ఫలితాన్ని అనుభవిస్తాడు: సుమన్ రూ.8 లక్షల నుంచి రూ.10లక్షల వరకు ట్యాక్స్ లేకుండా ప్లాన్ చేసుకోవచ్చు అంతేకాదు, సరైన ప్రణాళిక ఉంటే పెట్టుబడుల ద్వారా రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల వార్షిక ఆదాయం కలిగిన వారు కూడా పూర్తి పన్ను మినహాయించవచ్చునని చెబుతున్నారు. రూ.5 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చారు. రూ.5.50 లక్షల వరకు స్టాండర్డ్ డిడక్షన్ ఉంది. వీటికి తోడు సెక్షన్ 80 సీ కింద పీపీఎఫ్, ఈపీఎఫ్, పిల్లల ట్యూషన్, ఎన్పీఎఫ్లో పెట్టుబడి తదితర వాటితో మరో లక్షన్నర వరకు చూపించుకోవచ్చునని అంటున్నారు. ప్రీమియం హెల్త్ ఇన్సురెన్స్, సీనియర్ సిటిజన్స్, ఇంటి రుణం (రూ.2 లక్షలు).. ఇలా దాదాపు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల ఆదాయం వచ్చినా ట్యాక్స్ లేకుండా చూసుకోవచ్చునని చెబుతున్నారు. ఇందుకు సరైన ప్రణాళిక ఉండాలని అంటున్నారు. రకుల్కు అచ్చిరాని పెళ్లి.. విడాకులు..? ఇలా ప్లాన్ ఉదాహరణకు రూ.10 లక్షలు వేతనం వస్తే.. సెక్షన్ 80సీ మినహాయింపు - రూ.1,50,000, స్టాండర్డ్ డిడక్షన్ రూ.50,000, హోమ్ లోన్ ఇంట్రెస్ట్ - 2,00,000, ఎన్పీఎస్ - రూ.50,000, హెల్త్ ఇన్సురెన్స్, ప్రీమియమ్ పేమెంట్ రూ.50,000.. ఇలా ప్లాన్ చేసుకోవచ్చునని చెబుతున్నారు.

## కొత్తవలసలో అన్నప్రసాద వితరణ...



ఆమదాలవలస, సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కొత్తవలస గ్రామం బాలల కమిటీ ఆధ్వర్యంలో అంజయ్య రోడ్ లో వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గ్రామస్తులు సహకారంతో వినాయక మండపం వద్ద శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏట మాదిరిగానే ఏడాది కూడా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో 1200 మంది అన్నప్రసాద స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం స్వామివారి ని నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## సీతారాం ఏచూరికి ఎస్ఎఫ్ఐ

### సీతారాం ఏచూరి కి ఎస్ఎఫ్ఐ నాయకుల కొవ్వొత్తులతో నివాళి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :అమరచింత మండలం పరిధిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో హై స్కూల్ గ్రౌండ్ కాడి నుంచి క్యాండిల్స్ తీసుకొని భారీ ర్యాలీ నిర్వహించి ఘన నివాళులు అర్పిస్తూ ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు సీతారాం ఏచూరికి ఘన నివాళు లు అర్పించడం జరిగింది .ఈ సందర్భంగా వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా పని పనిచేశారు అన్నారు ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్ని కష్టాలు వచ్చినా ఎదురు కొని తట్టుకొని విద్యార్థి సంఘంలో చురుకుగా పాల్గొని పోరాటాలు చేసినాడు అన్నారు సీతారాం ఏచూరి చేసినటువంటి పోరాటాలను ఎప్పటికీ మరువలేనివి అని అన్నారు. సంఘంలో రాజి లేని పోరాటలు చేశారని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి చెందడం బాధాకరమైనటువంటి విషయమని గల్లి నుంచి ఢిల్లీ వరకు పేరు గౌరవం ఉన్నటువంటి వ్యక్తి అని అన్నారు ఆయన మృతి పట్ల బాధాకరమని అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి, రాకేష్, శివ, శ్రీకాంత్, శ్రీహరి, రాఘవేంద్ర, చరణ్ 25 విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నగర్ సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

### పాల్గొన్న పట్టణ సిఐ పరగంటి రవి కౌన్సిలర్ దేశిని రాధా సదానందం



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి జమ్మికుంటపట్టణ లోని మున్సిపల్ పరిధిలో గల కొత్తపల్లి 20వ వార్డులో వినాయక నగర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం నిర్వహించారు.అలాగే వినాయక మండపంలో మహిళా మణులు ఘనంగా పూజలు నిర్వహించారు వినాయక నగర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.అలాగే వారు మాట్లాడుతూ..ప్రతి ఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వివిధ రకాల పూజకార్యక్రమాలను,నిర్వహించారు అలాగే ప్రాణికోటి సుభిక్షంగా ఉండాలని,వానలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహిళా పూజలు నిర్వహించి ఆబొజ్జ గణపయ్యనువేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి వినాయక సేవా సమితి నాంపల్లి ప్రకాష్ విజయగిరి నాగార్జున రంగు ప్రవీణ్ పెండెం అవినాష్ అంబాల వినయ్ అంబాల ఆదర్శ్ బుర్ర శివ గురజాల రవల్ అంబాల అభిలాష్ బజ్జురి మణికంఠ రాయుళ్ల బాలకృష్ణ రాహుల్ దేశిని సూర్య ఐల అక్షయ్ పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్టు చేయడం దారుణం, ప్రజాస్వామ్యానికి రక్షణ లేదు...

### -అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు ప్రజాసంఘాల నాయకులు ఖండించాలి...

### -తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న...



రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల నేతలను పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేయడం దారుణమని ప్రజాస్వామ్యానికి రక్షణ లేదని, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడం మండలంలోని, రఘునాధపాలెం గ్రామంలోని తిరుమల దొనెలగుట్ట ప్రాంతంలో ఈనెల 5వ తేదీన పోలీసులకు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల నేతలు పదకొండు మంది నిజా నిర్ధారణకు కాల్పుల ప్రాంతానికి వెళ్తున్నారని, సమాచారం అందుకున్న పోలీసులు అశ్వాపురం, మణుగూరు ప్రాంతాల్లో బస్సులో ప్రయాణిస్తున్న వారిని దింపి అరెస్టు చేశారు. పౌర హక్కుల నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అని అన్నారు. భావప్రకటన స్వేచ్ఛకు ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఎన్ కౌంటర్ వాస్తవాలు తెలుసుకునేందుకు వెళ్తుంటే అక్రమంగా పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు. అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు ప్రజాసంఘాల నాయకులు ఖండించాలని సూచించారు.

## పలు గణపతి ఉత్సవాలలో పాల్గొన్న 25వ. డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత- రాజు...



రామగుండం సెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) :శనివారం గణపతి ఎనిమిదవ రోజు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మన 25 వ డివిజన్లోని ప్రగతి నగర్, సాయి నగర్, కెసిఆర్ కాలనీలో పలు ఏరియాలో ఏర్పాటుచేసిన గణపతి కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవంలో, ఈరోజు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు 25వ. డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత - రాజు గణపతి వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలందరూ కూడా ఆ గణపతి ఆశీస్సులతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ గణపతిని వేడుకోవడం జరిగింది.

## చలో నేడు గాంధీభవన్...

### -నూతనంగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ప్రమాణ స్వీకర ఉత్సవానికి చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు..!!

### -చేవెళ్లే అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భారత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 14 (జనం రిపోర్టర్) : చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ నమస్కరించి తెలియజేయునది ఏమనగా..... రేపు అనగా తేదీ 15-09-2024 ఆది వారం రోజున మధ్యాహ్నం 2 గంటల కు గాంధీ భవన్ లో జరుగబోయే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించుచున్న శుభ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం లోని, చేవెళ్ల,శంకర్పల్లి షాబాద్ మొయినాబాద్ నవాబుపేట్ మండల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని చేవెలే అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ తెలిపారు. ఆయన మాట్లాడుతూకావున ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మన చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు , సీనియర్ నాయకులు , అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం ఉత్సవాన్ని విజయవంతం చేయాలనిఆయన అన్నారు. చలో గాంధీభవన్ కార్యక్రమానికి చివరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులకు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# 11 సెప్టెంబర్ - పుట్టినరోజు రామ భక్తుడు - జిల్లా మేజిస్ట్రేట్ - కె.కె.నాయర్



: అయోధ్యలో శ్రీరామ జన్మభూమి కేసును ఒక కొలిక్కి తీసుకురావడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషించిన గొప్ప వ్యక్తులలో, అయోధ్య జిల్లా మేజిస్ట్రేట్ కె.కె. (కందనాగలతిల్ కరుణాకరన్) నాయర్ పేరును చాలా గౌరవంగా తీసుకుంటారు. అతను సెప్టెంబర్ 11, 1907 న కేరళలోని అలప్పుజా జిల్లా కుట్టనాడ్ గ్రామంలో జన్మించాడు. మద్రాసు యూనివర్సిటీ , బర్ద్వాసేని కాలేజ్ ఆఫ్ అలీఘర్ (ఉత్తర ప్రదేశ్) తర్వాత, అతను లండన్ విశ్వవిద్యాలయంలో విద్యను పొందారు. కేవలం 21 సంవత్సరాల వయస్సులో, అతను అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఐ సి ఎస్. పోటీలో ఉత్తీర్ణులయ్యారు. యు.పి., భారతదేశంలోని అనేక ప్రదేశాలలో జిల్లా అధికారిగా పని తరువాత, అతను 1949లో ఫైజాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ (కలెక్టర్) గా నియమించబడ్డాడు.నాయర్ రాముడికి అమితమైన భక్తుడు. శ్రీరాముని జన్మస్థలం వద్ద నిర్జనమైన 'బాబ్రీ మసీదు' ఉండడం, అందులో నమాజ్ కూడా చేయకపోవడం చూసి చాలా బాధపడ్డాడు. ఆయన తన అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ గురుదత్ సింగ్‌ను సవివరమైన సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేయవలసిందిగా కోరారు. అయోధ్యలోని ప్రజలు అక్కడ గొప్ప ఆలయాన్ని నిర్మించాలనుకుంటున్నారని దాని నుండి అతను తెలుసుకున్నాడు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్నందున భూమి బదిలీకి ఎలాంటి ఆటంకం లేదు. ఇంతలో, 22-23 డిసెంబర్ 1949 రాత్రి, హిందువుల పెద్ద సమూహం అక్కడ రాంలాలా విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇదంతా నాయర్ ప్రోద్బలంతో జరిగిందని కొందరు అంటున్నారు. అది ఏమైనా కావచ్చుబీ అయితే రాత్రే రాంలాలా దివ్య దర్శనం వార్త సర్వత్రా వ్యాపించింది. వేలాది మంది అక్కడికి వచ్చి డ్యాన్స్, పాటలు, కీర్తనలు చేయడం ప్రారంభించారు.ఆ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ దేశ ప్రధాని. స్వతహాగా హిందూ వ్యతిరేకి. అతను విగ్రహాలను అక్కడి నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి గోవింద్ వల్లభ్ పంత్‌కు చెప్పారుబీ అయితే ఇది అక్కడ అల్లకల్లోలానికి దారి తీస్తుందని నాయర్ స్పష్టం చేశారు. ఐనప్పటికీ, నెహ్రూజీ పట్టుబట్టినప్పుడు, మీరు ఏమి చేసినా సరే తాను విగ్రహాలు తొలగించడం జరగదు, మీరు అంతగా భావిస్తే ముందుగా తనను ఇక్కడి నుండి తొలగించండి అని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి అతన్ని పరిపాలనా సేవ నుండి సస్పెండ్ చేశారుబీ అయితే పదవిని వదులుకునే ముందు అక్కడ పూజ కొనసాగేలా ఏర్పాట్లు చేశారు. అతను అన్ని వాస్తవాలను సరిగ్గా వ్రాసాడు, ఇది చివరికి ఈ కేసులో సత్యం యొక్క విజయానికి దారితీసింది.నాయర్ సస్పెన్షన్ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేసి విజయం సాధించారు. ఐతే ఇది నెహ్రూజీకి నచ్చలేదుబీ ప్రభుత్వం తమపై వేధింపులు కొనసాగిస్తుందని నాయర్ గ్రహించారు. అందువల్ల, 1952లో, అతను అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌కు రాజీనామా చేసి, ప్రయాగ్‌రాజ్ హైకోర్టులో న్యాయవాద వృత్తిని ప్రారంభించాడుబీ రామమందిరం విషయంలో ఈ సంఘటనలు తర్వాత, అయోధ్య , చుట్టుపక్కల ఉన్న హిందువులు అతనిని తమ సార్వత్రిక నాయకుడిగా పరిగణించడం ప్రారంభించారు. అందరూ ఆయనను 'నాయర్ సాహెబ్' అని పిలిచేవారు. రామమందిరం కోసం న్యాయస్థానంతో పాటు పార్లమెంట్‌లోనూ పోరాడేందుకు రాజకీయాల్లోకి రావాలని అందరూ కోరారు. అందరి అభ్యర్థన మేరకు, నాయర్ తన కుటుంబంతో సహా హిందూ స్నేహపూర్వక పార్టీ 'భారతీయ జన్ సంఘ్'లో సభ్యులు అయ్యారు. మొదటగా ఆయన భార్య శకుంతలా నాయర్ ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేశారు. శాసన సభ సభ్యునిగా గెలిచేరు. 1962లో,. కేకే నాయర్ బహ్రైచ్ నుండి నాయర్ కైసర్‌గంజ్ నుండి లోక్‌సభ ఎంపీ లు అయ్యారు. నాయర్ సాహెబ్ పేరు కారణంగా, అతని డ్రైవర్ కూడా ఉత్తరప్రదేశ్ శాసన సభ కి ఎమ్మెల్యే అయ్యారు. ఆయన భార్య కైసర్‌గంజ్ నుంచి మూడుసార్లు ఎంపీగా ఉన్నారు. ఎమర్జెన్సీ సమయంలో వీరిద్దరూ ఇందిరా గాంధీ ఆగ్రహానికి గురై జైలులోనే ఉన్నారు. నయ్యర్ సెప్టెంబర్ 7, 1977న లక్నోలో మరణించారు. . నాయర్ కేరళకు చెందిన వ్యక్తిబీ కానీ వామపక్ష, కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల ఆయనకు అక్కడ గౌరవం దక్కలేదు. ఇప్పుడు విశ్వహిందూ పరిషత్ కృషితో 'కె.కె.నాయర్ స్మృతి ట్రస్ట్' స్థాపించి ఆయన జన్మస్థలంలో భవనాన్ని నిర్మిస్తున్నారు, అక్కడ సేవాకార్యక్రమాలతో పాటు పరిపాలనా సేవను కాంక్షించే యువతకు శిక్షణ ఇవ్వనున్నారు. శ్రీరామ మందిరం కోసం లక్షలాది మంది వీరులు ప్రాణాలు అర్పించారు. కె.కె.నాయర్ యొక్క సహాయం అయోధ్య రామ జన్మభూమి విషయం లో మరిచిపోలేనిది.

# ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి చెందిన వ్యక్తిపై పోచారం వర్గీయులు దాడి

**కాంగ్రెస్ నాయకుడు భీమాశంకర్ ఆరోపణ**

**ఒకరిపై ఒకరు వాట్సప్ లో వాయిస్ మెసేజ్ లా వల్ల ఘర్షణకు దారి తీసిన వైనం**

**బీమా శంకర్ కు గోపాల్ మధ్య ఘర్షణ**

**ఈ ఘర్షణలో భీమశంకర్ , ఆయన కొడుకు పై దాడి**



: ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం,ఇటీవల బారాస నుంచి కాంగ్రెస్ లోకి చేరిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్గీయుల మధ్య వాట్సప్ లో చేసుకుంటున్నా తిట్ల పురాణం, చివరికి దాడులకు దారి తీసింది ,ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండలం వడ్డేపల్లి లో చోటుచేసుకుంది. కాంగ్రెస్ నాయకుడు భీమశంకర్ తమపై ఇష్టం వచ్చినట్లు వాయిస్ మెసేజ్ లు పెడుతున్నట్లు గోపాల్ తో పాటు ఆయన కొడుకు మరి కొంతమంది కలిసి గురువారం రాత్రి భీమశంకర్ ఇంటిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ వారిని పక్కకు పెట్టి ఇరు వర్గాలు దాడులకు పాల్పడ్డారు. వీరిద్దరి మధ్య కొన్ని రోజులుగా వాట్సప్ లో వాయిస్ మెసేజ్ ల తిట్ల పురాణం కొనసాగుతుంది. చివరికి ఇది ఘర్షణకు దారితీసింది. ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి చెందిన బీమా శంకర్ ఇంట్లో చొరబడి ఇటీవల బారాస నుంచి కాంగ్రెస్లో చేరిన గోపాల్ పోచారం వర్గంలో ఉన్నారు.



కొన్ని రోజులుగా ఘర్షణ వాతావరణం నెలకొంది. బుధవారం రాత్రి ఏనుగు రవీందర్ రెడ్డి వర్గానికి చెందిన వడ్డేపల్లి వర్ని గ్రామస్తుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన భీమశంకర్ బుధవారంరాత్రి కు ఇంట్లోకి దూసుకెళ్లి భీమశంకర్ అతని 8 ఏళ్ల కొడుకు మీద కూడా దాడికి పాల్పడినట్లు భీమశంకర్ ఆరోపిస్తున్నారు...దాడిలో పాల్గొన్న వర్ని మండలానికి చెందిన బారాస పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్, కొడుకులు ,శ్రీనగర్ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన బారసనుండి కాంగ్రెసు కు వలస వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యని గులాబి కాంగ్రెస్ నాయకులు...అందరూ చూస్తుండగానే ఇంటిదగ్గర దాడి జరిగింది దాడి పాల్పడింది బాన్స్వాడ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరులు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గోపాల్ గ కుమారులు, వెలగపూడి జయంత్ వెలగపూడి యశ్వంత్ (బన్నా ) శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ ముప్పవరపు అన్వేష్ నెహ్రు నగర్ మాజీ సర్పంచ్ నాని బాబు శ్రీనగర్ మాజీ వార్డ్ మెంబర్ మేక రాజేష్ గంట వేణుచైతన్య అలియాస్ (బాబి) వీరితోపాటు అందరూ చూస్తుండగా పోలీస్ స్టేషన్లో దాడి చేసిన వ్యక్తుల్లో శ్రీనగర్ మాజీ సర్పంచ్ రాజు శ్రీనగర్ గ్రామానికి చెందిన కోనేరు శ్రీకాంత్ అందరు కలిసి దాడి చేసినట్లు భీమశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుడు భీమా శంకర్ తో పటు ఆయన కుమారుడు పై దాడికి పాల్పడ్డ గోపాల్, ఆయన కుమారులు, ఆయన అనుచరులు పై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం తీవ్రంగా ఆరోపిస్తున్నారు. లేనియెడల తామే ప్రత్యక్షంగా పోరాటానికి దిగుతామని ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం హెచ్చరిస్తుంది.

# తెలంగాణ కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**రేవంత్ అనుకున్న వారికే పదవులు ఇవ్వగలరా ?**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,కొత్త పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఢిల్లీ వెళ్లారు.ఆయన ప్రధాన లక్ష్యం.. కేబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవడం. ఇందు కోసంఆయన చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు.ఇప్పటికే అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోంది. పాలన గాడిలో పెట్టుకుంటున్నారు. ఈ సమయంలో కీలకమైన హెూం, విద్య వంటి శాఖలకు పూర్తి స్థాయి మంత్రులు లేరు. విధేయులకు ఆ పదవులు కట్టబెట్టి మరింత దూకుడుగా వెళ్లాలని రేవంత్ అనుకుంటున్నారు. కానీ సీనియర్లు రకరకాల కాంబినేషన్లతో తెర ముందుకు వస్తూండటంతో.. హైకమాండ్ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తూ వస్తోంది.కేబినెట్లో ఆరు మంత్రి పదవులు ఖాళీతెలంగాణ కేబినెట్లో ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డితో కలిపి పన్నెండు మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు కేబినెట్ బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఆశావహులు ఉత్సాహంగా పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయడానికి చూపించడానికి ఖాళీగా ఉంచారు. అందరికీ టార్గెట్లు పెట్టి ఎన్నికల్లో పని చేయించుకున్నారు. వారంతా ఇప్పుడు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఆరు స్థానాల్లో భర్తీ చేస్తే.. ఇక పదువులు రావని అసంతృప్తి చెందే వారు ఉంటారు. అందుకే.. ఒకటి, రెండు ఖాళీగా ఉంచి కనీసం నాలుగు మంత్రి పదవుల్నైనా భర్తీ చేయాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. ఇదే టార్గెట్ తో ఆయన ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**రేసులో పలువురు సీనియర్లు**

క్యాబినెట్ విస్తరణలో తమకు చోటు దక్కుతుందని పలువురు సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్, వినోద్ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. దళిత కోటాలో వీరిద్దరిలో ఒకరికి అచేచఅవకాశం ఉందని చెబుతున్నారు. మంచిర్యాల నుంచి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తమ సీనియార్టీని గుర్తిస్తారని ఎదురు చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి ..తమ తమ జిల్లాల్లో తామే ఉండటాన్ని ప్లస్ పాయింట్ గా ఎంచుకుంటున్నారు. వీరితో పాటు నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్, మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ మంత్రి పదవుల కోసం.. హైకమాండ్ వద్ద తమ పలుకుబడిని ఉపయోగించుకుంటున్నారు. ఎవరికి చాన్స్ వస్తుందా అన్నది సస్పెన్స్ గానే ఉంది.

**రేవంత్ లిస్ట్ వేరే**

రేవంత్ రెడ్డి తనకు విధేయులుగా ఉండేవారిని.. పాలనలో తన వేగాన్ని అందుకునే వారిని.. సామాజిక సమీకరణాల్ని చూసుకుని



కొన్ని పేర్లు రెడీ చేసుకున్నారు. గతంలోనే ఆయన ఆ జాబితా సమర్పించారు. కానీ ఇతర సీనియర్ నేతల అభ్యంతరాలతో గ్రీన్ సిగ్నల్ రాలేదు. గతంలో ఆగిపోయినా.. తాను అనుకున్నట్లుగానే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ చీఫ్పదవి ఇప్పించుకున్నట్లుగానే మంత్రి పదవుల విషయలోనూ తాను అనుకున్న వారికే ప్రాధాన్యత ఇచ్చేలా హైకమాండ్ ను ఒప్పించాలని రేవంత్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు.

# నా పొలం కబ్జా చేసుకున్నారు... నాకు న్యాయం చేయండి

**బడా బాబు నుంచి భూమికి విముక్తి కల్పించండి**

**ఓ వృద్ధుని ఆవేదన**

అధికార బలం, కండబలం, ఆర్థిక బలం ఉంటే అన్ని ఇంటికి వచ్చి పడతాయి.. కానీ నిరుపేదలకు మాత్రం ఎక్కడికి వెళ్లినా న్యాయం జరగదు. ఎందుకంటే వాడు పేదోడు, పెద్దోడు అయితే చట్టం చుట్టంగా మారుతుంది. అధికారులు దగ్గరుండి పనులు చేసి పెట్టుతారు, ఇదండీ మన సమాజంలో జరుగుతున్న పనితీరు.. ఇకపోతే అసలు విషయానికి వద్దాం... కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం సోమేశ్వర్ శివారులోని వాసుదేవ్ పల్లిలో బాన్స్వాడకు చెందిన పెద్ద గంగారం కు చెందిన మూడు ఎకరాల భూమిని బడా కాంట్రాక్టర్ నర్సింగ్ రావు ఆ భూమిని కబ్జాకు పాల్పడ్డారు. ఈ విషయంలో గంగారం ఏదో విధంగా కష్టపడి సర్వేయర్ ద్వారా తన పొలాన్ని కొలతలు కొలుచుకున హద్దులు పాతుకున్నారు. తన పొలంలో తనకు రానివ్వడం లేదు అంటూ పెద్ద గంగారం, బాన్సువాడ తాసిల్దార్ గంగాధర్ దగ్గరకు వెళ్లారు... సార్.. నా భూమి లోకి నర్సింగ్ రావు అనే కాంట్రాక్టర్ భూమిని కబ్జా చేసుకొని తనను ఆ భూమిలోనికి రాకుండా అడ్డుపడుతున్నారు అంటూ ప్రాధేయపడ్డారు.. సరే కానీ ఈ విషయంపై సర్వే చేసిన అధికారిని తీసుకురండి అప్పుడు న్యాయం చేస్తా ...ఇది పోలీసుల సలహా.. రెవిన్యూ కార్యాలయం కి వెళ్లి సర్వేయర్ దగ్గరికి వెళ్లి సార్... మిమ్మల్ని పోలీస్ అధికారులు స్టేషన్కు రామం అంటున్నారు.. మీరు నా పొలం కలిసి హద్దులు పాతారు గదా. ఈ విషయంపై మీతో పోలీస్ పెద్ద సార్లు మాట్లాడతారట... నేనెందుకు పోలీస్ స్టేషన్ కి రావాలి, నా పని నేను చేశాను, సరే అంతగా అడుగుతున్నావ్ కదా ..ఒక్కసారి సబ్ కలెక్టర్ అనుమతి తీసుకోండి అయితే వస్తా ఇది సర్వేయర్ మాటలు.. తన పొలాన్ని మరొక వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకుంటే రెవెన్యూ అధికారులు వచ్చి అక్కడ హద్దులు చూపి ఇక్కడ సాగు చేసుకో అని చెప్పి వెళ్ళిపోతే, సదరు కాంట్రాక్టర్ నర్సింగరావు ఆ భూమిలో అడుగుపెట్టకుండా చేస్తున్నారు. ఈ విషయంలో ఆ వృద్ధునికి సాయం చేయవలసిన చట్టం, రెవెన్యూ శాఖ చుట్టంగా బడా బాబుకుమారిపోయింది.. మరి ఆ వృద్ధునికి భూమి వచ్చేది ఎలా?

**అసలు ఏం జరిగింది ?**

1955లో అప్పట్లో గంగారం తాతలు నలుగురు వారికి గత ప్రభుత్వం నిరుపేదగా గుర్తించి వాసుదేవ్పల్లి శివారులో 14 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పగించింది. వారసత్వంగా వస్తున్న ఈ భూమిలో వారి పిల్లలు సాగు చేసుకుంటూ బతుకు విలదీస్తున్నారు. పూర్తిగా రాళ్లు రప్పలతో నిండిన ఈ భూమిని కష్టపడి సాగు



భూమిగా మార్చుకున్నారు. ఈ భూమిపై సోమేశ్వర్ గుట్టపై దశాబ్దాల కాలంగా స్టోన్ క్రషర్ నడిపిస్తున్న యజమాని బడా కాంట్రాక్టర్ నర్సింగ్ రావు కన్ను పడింది. ఇంకేముంది ఈ నలుగురు వ్యక్తులు నుంచి నలుగురికి గాలం వేశారు. 14 ఎకరల భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు జరిపారు, చేసిన ప్రయత్నం ఫలించింది. కానీ పెద్ద గంగారం మాత్రం తన భూమి ఇవ్వడానికి అంగీకరించలేదు. ఆ నిరుపేదలకు ఇచ్చిన భూమి ప్రభుత్వ భూమి నిరుపేదలకు ప్రభుత్వం పట్టా చేసి పట్టా పాస్ పుస్తకాలు అందజేసింది. 2018లో గులాబీ ప్రభుత్వం ప్రభుత్వ భూములు అమ్మడం, కొనడం పై నిషేధించింది. ఎప్పటినుంచో కన్ను పెట్టుకొని చూస్తున్నా నర్సింగ్ రావు ఆ భూమిని ఏ విధంగా అయినా తన పరిధిలోకి తీసుకోవాలని ఆలోచించారు. ఇంకేముంది ఆయనకు ఆలోచన తట్టింది.. ఎలా తట్టిందంటే ఆ ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న వారు పూర్తిగా నిరుపేదలు. వర్షాధారంగా పంటలు పండించుకుంటున్నారు. వర్షాలు లేకుంటే పంటలు పండవు. ఈ విషయాన్ని ఆ భూమి లబ్ధిదారులకు దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్కొక్క ఎకరానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తాను నాకు అమ్మి వేయండి అంటూ వారికి బెదిరించో, బుజ్జగించు 12 ఎకరాల భూమిని ముగ్గురు వ్యక్తుల నుంచి 99 ఏళ్ల కౌలు నామ పత్రం కింద పత్రాలను రాసుకొని ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. వాస్తవానికి పేదవాళ్ల భూమిని 99 ఏళ్ల పేరిట కౌలు నామ పత్రాలు రాసుకుని తీసుకోవడం చట్టరీత్య నేరం. కానీ ఆ వ్యక్తి బడా కాంట్రాక్టర్, అంతేకాదు ఆయనకు రాజకీయ అండదండలు, ఆర్థిక బలం, కండబలం ఉంది. దీంతో చట్టం, రెవెన్యూ, పాలకులు, ఆ బడా బాబు వైపే ఉన్నారు. తప్పని పరిస్థితుల్లో ఈ 12 ఎకరాల భూమిని నర్సింగరావు 99 ఏళ్ల కౌలు పేరుతో భూమిని స్వాధీనం చేసుకుని పాస్ పుస్తకాలను వారి దగ్గర నుంచి తీసుకున్నారు. కానీ పెద్ద గంగారం మాత్రం తనకు చెందిన మూడు ఎకరాల భూమిని ఇవ్వడానికి నిరాకరించారు. ఈ మూడు ఎకరాలను కూడా తీసుకోవాలని కన్ను వేసి బలవంతంగా ఆ మూడు ఎకరాలను కూడా స్వాధీనం చేస్తున్నారు. తన భూమిలోకి తాను వెళ్ళనివ్వకుండా నర్సింగ్ రావు తన రాజకీయ బలంతో, ఆర్థిక బలంతో ఆ పెద్ద గంగారంకు భూమి ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఈ విషయంలో పెద్ద గంగారం తన భూమి కోసం పోరాడి సర్వే చేసుకుని హద్దులు పాతుకుంటే నర్సింగ్ రావు దాంట్లోనికి రానివ్వకుండా అడ్డుపడుతున్నారు. ఈ విషయంపై పెద్ద గంగారం ఆధారంతో సహా తాసిల్దార్ గంగాధర్ దగ్గరికి వెళ్తే... పోలీస్ స్టేషన్ కి వెళ్ళు అక్కడ న్యాయం జరుగుతుంది.. పోలీస్ స్టేషన్ కి వెళ్తే రెవెన్యూ కార్యాలయం కి వెళ్ళు అక్కడ న్యాయం జరుగుతుంది అంటూ ఇరు శాఖల అధికారులు ఆ వృధా రైతుల ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అటు రెవెన్యూ శాఖకు దగ్గరకు వెళ్లిన, ఇటు పోలీస్ శాఖకు దగ్గరకు వెళ్లిన ఎవరు కూడా ఆ వృద్ధునికి న్యాయం చేయడం లేదు. కారణం ఆ భూమిని స్వాధీనం చేసుకున్న వ్యక్తి చోటామోటా నాయకుడు కాదు ఒక బడా కాంట్రాక్టర్, అందుకే చట్టం, రెవెన్యూ, ఆ బడా బాబుకు చుట్టంగా మారిపోయారు. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ కార్యాలయాలు చుట్టూ తిరిగి అలసిపోయిన పెద్ద గంగారం చివరికి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు గాంధీ మార్గంలో పోవడానికి సిద్ధమయ్యారు. రెండు రోజుల్లో తన భూమి తనకు ఇవ్వకుంటే సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కుటుంబ సభ్యులతో కలిసి దీక్ష చేయడానికి సిద్ధమవుతున్నారు గంగారం కుటుంబ సభ్యులు.

# హైటెక్ వ్యభిచార గుట్టురట్టు

నిజామాబాద్ నగర శివారులోని ఒక స్టార్ హెూటల్ పై పోలీసులు రైడ్ చేశారు. బుధవారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు డిచ్పల్లి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో హైటెక్ వ్యభిచారం గుట్టు రట్టయింది. ఇతర ప్రాంతాల నుంచి యువతులను, మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం నిర్వహిస్తున్నట్టు పోలీసుల దాడిలో బహిర్గతమైంది. ఈ సందర్భంగా వీటులను, మహిళలను యువతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో పేకాట నిర్వహించినప్పుడు ఒకసారి పోలీసులు దాడి నిర్వహించారు. ఇప్పుడు ఏకంగా వ్యభిచారం నిర్వహణ వ్యవహారం బహిర్గతం కావడం గమనార్హం.

# బాన్సువాడలో కత్తిపోట్లు.... కలకలం

**తల్వార్ తో స్నేహితు డు పై దాడి... తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలింపు**





కామారెడ్డి జిల్లా బాన్సువాడ లో కత్తిపోట్ల కలకలం సృష్టించింది. ఇద్దరు స్నేహితులు పీకల వరకు మద్యం సేవించి నడి రోడ్డుపై తోటి స్నేహితులు పై తల్వార్ దాడి చేశారు. ఈ ఘటనలో ఒక వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యారు. వందల మంది చూస్తుండగా నడి రోడ్డుపై తల్వార్ దాడి చేయడం బాన్సువాడ పట్టణంలో కలకలం రేపింది. వివరాలు కి వెళ్తే బాన్సువాడ పట్టణం లో తడ్కోల్ రోడ్డులో గల మధురాలయ బార్‌లో సంజీవ్ ,సోను సింగ్ బార్ లో అతిగా మద్యం సేవించి ఒకరినొకరు వాగ్వాదానికి దిగారు, తరువాత వారు బార్ నుండి బయటకు వచ్చి మళ్ళీ గొడవపడి సోను సింగ్ ,సంజీవ్‌ను తల్వార్‌తో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సంజీవ్ పై తల్వార్ తో దాడి చేయగా సంజీవ్ కుడి చేయి కి బలమైన గాయలకు గురయ్యాడు. .సంజీవ్ ను వెంటనే బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి తదుపరి చికిత్స గురించి నిజామాబాద్ కు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తరలించారు, సోనీ సింధు అదుపులకు తీసుకున్నారు పోలీసులు.

# డివైడర్ ను ఢీకొన్న అంబులెన్స్ వైద్యం అందక బాలుడి మృతి





ఆ బాలుడు అనారోగ్యానికి గురి అయ్యారు. కుటుంబ సభ్యులు ఆ బాలుని ఆసుపత్రికి తరలించడానికి అంబులెన్స్ మాట్లాడుకుని అంబులెన్స్‌లో మహారాష్ట్రకు తరలిస్తుండగా గురువారం తెల్లవారుజామున అంబులెన్స్ డివైడర్ ఢీకొనడంతో బాలునికి సరైన సమయానిక వైద్య సేవలు అందకపోవడంతో మృతి చెందిన ఘటన నిజం సగర్ చోటుచేసుకుంది.జాతీయ రహదారిపై డివైడర్ ను అంబులెన్స్ ఢీ కొట్టిన ఘటన నిజాంసాగర్ మండలంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలుడిని తరలిస్తుండగా నర్సింగ్ రావుపల్లి వద్ద 161 హైవే పై ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వైద్యం అందక బాలుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్రలోని దేగావ్ కు చెందిన శంకర్ రావు మానే కొడుకు సాత్విక్(5) అనారోగ్యానికి గురవడంతో హైదరాబాద్ కు తరలించారు. అక్కడ చికిత్స కోసం ఎక్కువ ఖర్చు కావడంతో దెగ్లూర్ లోనే చికిత్స చేద్దామని నిర్ణయించుకున్నారు. తిరిగి గురువారం రాత్రి అంబులెన్స్ లో వెంటిలేటర్ పై దెగ్లూర్ కు బయలు దేరారు. కాగా అంబులెన్స్ తెల్లవారుజామున మూడు గంటల సమయంలో నర్సింగ్ రావు పల్లి వద్ద డివైడర్ ను ఢీకొట్టింది. హైవే అంబులెన్స్ వచ్చినా అందులో వెంటిలేటర్ లేదు. దీంతో చాలా సమయం అదే అంబులెన్స్ లో వేచి ఉన్నారు. ఈ క్రమంలో సరైన వైద్యం అందక బాలుడు మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని ఎస్సై సుధాకర్ పరిశీలించారు.

# రేవంత్ రెడ్డితో పోరుకు కేసీఆర్ రెడీ

**18న కీలక సమావేశం**



సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనపై కేసీఆర్ మౌనంగా ఉంటున్నారు. ప్రభుత్వ పథకాల అమలుతో పాటు మొన్నటి ఖమ్మం వరదల వరకు ఒక్కమాట కూడా మాట్లాడలేదు. బడ్జెట్ పై ఆయన మీడియా పాయింట్ లో మాట్లాడిన మాటలే చివరివి. కేటీఆర్, హరీష్ రావులు ఎంత విమర్శించినా కేసీఆర్ మాత్రం క్లారిటీతో ఉన్నారు. ప్రజల్లో అసంతృప్తి వస్తే పోతుంది, కానీ వ్యతిరేకత వస్తే తట్టుకోలేము అన్నది కేసీఆర్ కు బాగా తెలుసు. అందుకే రేవంత్ రెడ్డి సర్కార్ పై రైతుల్లో ఉన్న అసంతృప్తి వ్యతిరేకతగా మారాలన్న ఆలోచనతో ఆయన వెయిట్ చేస్తున్నట్లు కనపడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 100రోజుల్లో హామీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చింది. దాదాపు 10నెలలు గడుస్తున్నా హామీలు పట్టాలెక్కలేదు. ముఖ్యంగా రైతాంగ సమస్యలు, రైతుబంధు అంశంపై కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 18న తెలంగాణ భవన్ లో కీలక సమావేశం జరగబోతుంది. ఈ సమావేశం నుండే మొదట పార్టీ ప్రక్షాళన స్టార్ట్ చేయబోతున్నారు. ఉద్యమకారులకు పార్టీలో కీలక పదవులు ఇవ్వటంతో పాటు కేసీఆర్ యాక్టివ్ టీంను ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశం తర్వాత కేసీఆర్ రెగ్యూలర్ గా జిల్లా పర్యటనలు, రైతులతో భేటీలు ఉండబోతున్నట్లు పార్టీ వర్గాలంటున్నాయి. కేసీఆర్ పర్యటనల సందర్భంగా కేటీఆర్, హరీష్ రావులు ఎక్కడా యాక్టివ్ గా కనపడరు. కేసీఆర్ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉంటే వీరిద్దరూ దక్షిణ తెలంగాణలో ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక, ఈ మీటింగ్ తర్వాత ఎమ్మెల్సీ కవిత రోల్ ఏంటీ అనేది స్పష్టత రాబోతుంది.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి, కోడిగుడ్లు, టమాటాలతో దాడి




హైదరాబాద్ కొండాపూర్లోని బారస ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆయన ఇంట్లోకి అరికెపూడి గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్య కర్తలు గేట్లు దూకి చొచ్చుకెళ్లారు. కౌశిక్ రెడ్డిపై రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. ఈ ఘటనలో కౌశిక్ ఇంటి కిటికీలు ధ్వంసమయ్యాయి. గాంధీ అనుచరులను పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పోలీసులు, గాంధీ అనుచరుల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. భారీ ఎత్తున పోలీసు బలగాలు అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను సముదాయిస్తున్నారు.

# ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

నిజామాబాద్ జిల్లా నందిపేట మండల కేంద్ర గ్రామ పంచాయతీ సెక్రటరీ నవీన్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు రూ.2వేలు లంచం తీసుకుంటుండగా నవీన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నందిపేట మండలం కంఠం గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. నవీన్ నందిపేట మండలం ఉమ్మెడకు చెందిన వ్యక్తి. ఇటీవల పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com